# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 19 డిసెంబర్ 2023 16 పేజీలు




### అధికారులు ప్రజలకు జవాబుదారి తనంతో

# విధులు నిర్వహించాలి

**ప్రజాసంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పాలన అందించాలి**

**గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయండి**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు**



మంథని - ప్రభాతవార్త: ప్రజాసంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు పాలన అందించే విధంగా అధికారులు ప్రజలకు జవాబుదారి తనంతో విధులు నిర్వహించాలని గ్రామాల అబివృద్ధి కోస వాటి అవసరాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు.

2లో...

## వాగును పంచుకున్నారు..

# దోచుకుంటున్నారు

**ప్రజా ప్రతినిధులే అక్రమ రవాణా చేస్తున్నారా?**

**పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుక తోడేస్తున్నారు**

**అడ్డు అదుపు లేకుండా రవాణా**

**పట్టించుకొని అధికారులు**

కోరుట్ల, ప్రభాతవార్త: మనం నిత్యం జీవితంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తులు, అప్పులు పంపకాలు చేయడం, బిజినెస్ పాట్నర్స్ వ్యాపారాలు పంచుకోవడం చూస్తుంటాం. కానీ కోరుట్లలో విచిత్రంగా వాగును ప్రజాప్రతినిధులు మా వార్డు పరిధిలోకి మీరు రావద్దని, మీ వార్డు పరిధిలోకి మేము రామంటూ వాగును పంచుకొని మరి ఇసుకును దోచుకుంటున్నారు. కోరుట్ల పట్టణంలో యెఖీన్‌పూర్ శివారు నుండి మాదాపూర్ శివారు వరకు సుమారు ఐదు నుండి ఆరు కిలోమీటర్ల మేర వాగు విస్తరించి ఉంది.



2 లో..

# నిరుపేదలకు ఆశలు

**ఇంటి స్థలాలు ఉచితంగా ఇప్పిస్తామని ప్రచారం**

**నర్సింగాపూర్ శివారులో 220 ఎకరాల ప్రభుత్వ భూమి**

**మూడు నెలల నుండి అనేక ప్రాంతాల నుండి మహిళలు రాక**

**ఒక్కొక్కరి వద్ద రూ.200 తీసుకోని 120 గజాల భూమి హద్దులు పెట్టి అప్పగింత**

**ఇప్పటికీ 5,000 మంది వరకు అందజేత**

**ఇతర జిల్లాల నుండి 5 వేల పైన జగిత్యాలకు భారీగా తరలివచ్చిన మహిళలు**

**ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా**

**ఏడుగురు సిపిఎం నాయకులపై కేసు నమోదు**

2 లో..



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఉచితంగా ఇంటి స్థలాలు ఇస్తున్నామని తెలుపడంతో అనేకమంది మహిళలు తరలివచ్చి దరఖాస్తు చేసుకుంటున్నారు. జగిత్యాల జిల్లా రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులో 220 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. గత మూడు నెలల నుండి సిపిఎం నాయకులు ఈ ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు ఉచితంగా 120 గజాల ప్లాటు ఇస్తున్నామని తెలపడంతో జగిత్యాల జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి అనేకమంది మహిళలు తరలిరాగా వారి వద్ద నుండి రూ.200 తీసుకుంటూ 120 గజాల ఇంటి స్థలానికై హద్దులు పెట్టి వారి పేర్లు నమోదు చేసుకుంటున్నారు. ఇట్టి విషయం తెలియడంతో సోమవారం జగిత్యాల జిల్లా నుండి కాక సిరిసిల్ల, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, పెద్దపల్లి తదితర జిల్లాల నుండి మహిళలు సుమారు 5,000 మంది వరకు జగిత్యాల చేరుకున్నారు.

## 21న సింగరేణి ఎన్నికలపై

# రాష్ట్ర హైకోర్టు తీర్పు



గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్ సంస్థలో కార్మిక సంఘాలకు జరుగుతున్న గుర్తింపు ఎన్నికల నిర్వహణపై 21వ తేదీన రాష్ట్ర హైకోర్టు తీర్పునివ్వనుంది. సింగరేణి ఎన్నికల నిర్వహణ ఆలస్యం అవుతున్నందు వల్ల కొన్ని కార్మిక సంఘాలు కోర్టును ఆశ్రయించడం వల్ల హైకోర్టు గతంలోనే డిసెంబర్ 27వ తేదీన ఎన్నికలు నిర్వహించాలని తీర్పునిచ్చింది. ఈ మేరకు ఎన్నికల షెడ్యూల్ వెలువరించిన తరువాత రాష్ట్ర శాసన సభ ఎన్నికల షెడ్యూల్ రావడంతో ఎన్నికలను కొనసాగుతున్న షెడ్యూల్ ప్రకారమే 27వ తేదీన ఎన్నికలు నిర్వహించాలని తిరిగి హైకోర్టు ఆదేశించింది.

2 లో..

# ప్రజావాణి కార్యక్రమానికి 206 ఫిర్యాదులు



2లో...

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

# వాగును పంచుకున్నారు.. దోచుకుంటున్నారు

మొదటి పేజి తురువాయి..

అంతకుముందు ఏడాది, గతేడాదిలో కోరుట్లలో పుష్కలంగా వానలు కురువడంతో పెద్ద ఎత్తున ఇసుక తెప్పలు కుప్పలుగా చేరి వాగంతా నదిని తలపించేలా ఎంతో ఆహ్లాదకరంగా మారింది. ఎన్నడూ లేని విధంగా లక్షలాది విలువ చేసే ఇసుక వాగులో చేరడంతో అట్టి ఇసుకపై అక్రమార్కులు కన్నుపడింది. అనుకున్నదే తడవుగా కొందరు ప్రజాప్రతినిధులు ఇట్టి ఇసుకను మాయం చేసేందుకు అధికారులు, పోలీసుల అండదండలతో రంగంలోకి దిగారు..? ఆయా వార్డుల్లో గల వాగు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు తమ పరిధిలో ఉన్న వాగులో ఇసుక మేమే తీసుకుంటామని, మాప్రాంతానికి ఇతరులు రావద్దంటూ గిరిగేసుకొని మరి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. ఆ ప్రాంతాల్లోని వాగుల్లోకి దిగేందుకు కొంత మంది పట్టాదారులు అడ్డుకుంటే వారికి డబ్బులు ఇచ్చి మరి వాగులోకి దారులు చేసుకొని ఇసుక రవాణాను విచ్చలవిడిగా తరలిస్తున్నారు. ఎంతో నిండు ఇసుకతో కలకలలాడుతున్న వాగు కేవలం 5నుండి 6నెలల్లోనే వాగును నిర్జీవంగా మార్చి ఇసుకను తరలించేశారు. ఇంకా మిగిలిన ఇసుకను సైతం వాగు మధ్యలో నుండి బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో ఒడ్డుకు తీసుకువచ్చి ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణా చేస్తున్నారు. ఇసుక తరలించే అక్రమార్కులు గతంలో రాత్రి వేళల్లోనే ఇసుక రవాణా చేస్తుండేవారు కానీ ఇప్పుడు నేరుగా ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రిల్లు తేడా లేకుండా ఎప్పుడుపడితే అప్పుడే ఇసుకను వాగునుండి తీస్తున్న పట్టించుకునే వారే కరువయ్యారు. పూల్‌వాగుపై ప్రధాన బ్రిడ్జి నుండి ఎటుచూసినా ఇసుక ట్రాక్టర్లే కనబడుతున్నా పట్టించుకునే అధికారులే లేకపాయే..? అడపదడప పోలీసులు ఇసుక



ట్రాక్టర్‌లను పట్టుకొని పోలీసు స్టేషన్‌కు తరలించే క్రమంలో కోరుట్ల నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతిధులు ఫోన్ చేసి ఇసుక ట్రాక్టర్‌లను విడిచిపెట్టాలని తెలపడం ఇసుక రవాణా చేస్తున్న వారికి మద్దతు పలకడం చూస్తేంటే వారి కనుసన్నల్లోనే ఈ రవాణా జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఇటీవల నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డ్రగ్స్ మాటేత్తకుండా చేయాలని, బెల్ట్ షాపుల తాట తీయాలని అధికారులను ఆదేశించాడు. అసెంబ్లీ సమావేశాల్లో సైతం నేరేళ్ల గ్రామంలో జరిగిన ఇసుక అక్రమ రవాణాపై, కేసులపై ప్రస్తవించడం చూస్తేంటే రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక మాఫియాను అడ్డుకట్ట వేసే విధంగా చర్యలు తీసుకుంటారని తెలుస్తుంది. ఏది ఏమైనప్పటికీ కోరుట్లలోని వాగు నుండి ఇసుక తీస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని వాగును, భూగర్భ జలాలను పరిరక్షించాలని కోరుట్ల ప్రజలు, ప్రముఖులు, ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.

## 21న సింగరేణి ఎన్నికలపై రాష్ట్ర హైకోర్టు తీర్పు

మొదటి పేజి తురువాయి..

ఈ నేపథ్యంలో 3వ తేదీన ఎన్నికల ఫలితాల అనంతరం 5వ తేదీన కార్మిక శాఖ అధికారులు ఎన్నికల్లో పాల్గొంటున్న సంఘాల ప్రతినిధులను ఆహ్వానించి, ఈ నెల 27వ తేదీన గతంలో సమర్పించిన నామినేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించింది. ఎన్నికల తరువాత జరిగిన రాజకీయ మార్పుల వల్ల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి ఎన్నికలు కొత్త ప్రభుత్వం ఇప్పుడే వచ్చినందు వల్ల ఎన్నికలు నిర్వహించడానికి మార్చి వరకు గడువు ఇవ్వాలని కోరింది. కాగా రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి అభ్యర్థనపై ఎవరైనా అభ్యంతరం ఉంటే 21 లోపు కౌంటర్ పిటిషన్ ఇవ్వాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ నెల 21వ తేదీన ఇరు వర్గాలవాధనలు విన్న తరువాత హైకోర్టు ఒక నిర్ణయం ప్రకటించనుంది. ఆ నిర్ణయం కోసమే కార్మిక సంఘం ప్రతినిధులలో, నాయకులలో టెన్షన్ టెన్షన్‌కు గురవుతున్నారు. ఈ నెల 27వ తేదీన ఎన్నికలు జరుగుతాయా... లేదా అని సందిగ్ధంలో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులున్నారు.

# నిరుపేదలకు ఆశలు

మొదటి పేజి తురువాయి..

మొదట కలెక్టర్ కార్యాలయం అక్కడ పోలీస్ బందోబస్తు ఎక్కువగా ఉండడం చేత కలెక్టర్‌ను కలవలేకపోయారు.అక్కడ నుండి ఆర్డీవో కార్యాలయం చేరుకొని ధర్నా నిర్వహించారు.అనంతరం ఒక్కొక్కరి వద్ద నుండి ధరఖాస్తులు తీసుకొని ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు.పట్టించుకోని రెవెన్యూ అధికారులు,గత మూడు నెలల నుండి ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలాలు ఇస్తున్నట్లు సిపిఎం నాయకులు ప్రచారం చేయడంతో అనేకమంది తరలివస్తూ రూ.200 వారి వద్ద తీసుకొని 120 గజాల భూమి హద్దులు పెట్టి వారి పేరు నమోదు చేసుకుని వారికి అప్పగించడంతో ఆ స్థలంలో గుడిసెలు నిర్మించుకున్నారు.ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు.మూడు నెలల నుండి ఇంత వ్యవహారం జరుగుతున్నప్పటికీ రెవెన్యూ సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం ఆ ప్రాంతంలో జరుగుతున్న వ్యవహారంపై ప్రభుత్వం భూమి కేటాయింపుపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈరోజు 5000 పైన మహిళలు జగిత్యాలకు వచ్చి ధర్నాలు చేయడం ఎంత వరకు సమంజసం అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి: సిపిఎం ఆధ్వర్యంలో మహిళల ర్యాలీ,ధర్నా జగిత్యాల ఆర్డీవోకు వినతిపత్రం**

ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో పిలుపునివ్వగా వివిధ ప్రాంతాల నుంచి మహిళలు జగిత్యాలకు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఆధార్‌కార్డులు,ధరఖాస్తులతో జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్నారు.కలెక్టరేట్ నుంచి భారీ ర్యాలీగా యావర్‌రోడ్డు మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు వెళ్లిన మహిళలు ధర్నా చేపట్టి



అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు.మహిళలతో కలిసి సిపిఎం రాష్ట్ర,జిల్లా నాయకులు హాజరై వారితో ర్యాలీలో పాల్గొన్నారు.జగిత్యాల రూరల్ నర్సింగాపూర్ గ్రామ శివారులోని 220 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని,ఇండ్లు లేని నిరుపేదలు అట్టి భూమిలో 100 రోజుల నుండి గుడిసెలు వేసుకొని అక్కడే జీవనం సాగిస్తున్నారని సిపిఎం రాష్ట్ర నాయకులు వెస్లీ,సిఐటీయు జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన తెలిపారు.అక్కడే ఎండకు ఎండుతూ,వానకు తడుస్తూ,చలికి వణుకుతూ బ్రతుకుతున్నారని,ప్రభుత్వం వెంటనే సర్వేలు చేసి ప్రతి ఒక్కరికి 120 గజాల చొప్పున ఇండ్ల పట్టాలు ఇచ్చివారిని ఆదుకోవాలని సులోచన ప్రభుత్వాన్ని కోరారు.

**గుడిసెలు వేసేందుకు ప్రోత్సహించిన 7 గురిపై కేసు....** జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్‌లో గల ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకునేందుకు ప్రోత్సహించిన 7 గురు సిపిఎం నాయకులపై జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. రమేష్, బాలకృష్ణ, తిరుపతి, సులోచన, శంకర్, అరుణ్, నాగరాజులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.





### అధికారులు ప్రజలకు జవాబుదారి తనంతో

# విధులు నిర్వహించాలి





మొదటి పేజి తురువాయి..

సోమవారం మంథని మండల పరిషత్తు అధ్యక్షుడు కొండ శంకర్ అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్తు సర్వసబ్య సమావేశానికి ఆయన ముఖ్యఅథితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మండలస్థాయి అధికారులకు ప్రజలు వినతి పత్రాలు అందిస్తే వాటిని సత్వరమే పరిష్కారం అయ్యేవిదంగా చూడాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ అధికారులు ఈవిషయంలో తగు జాగ్రత్తలు వహించాలన్నారు. రాష్టంలో ఎన్నికల తరువాత ప్రజల నిర్ణయం మేరకు నూతన ప్రభుత్వం ఏర్పాటైందని ఇక పై మంథని నియోజకవర్గంలో వ్యక్తి కేంద్రంగా కాకుండా ప్రజల కేంద్రంగా ప్రజాసంక్షేమం, అభివృద్ధి ద్యేయంగా పాలన సాగుతుందన్నారు. ప్రభుత్వ పాలనలో అన్ని జవాబుదారి తనం తీసుకవస్తామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలన్నారు. కార్యాలయాల చుట్టు ప్రజలను తిప్పించుకునే అలవాటును మానుకోవాలన్నారు. ప్రభుత్వ అధికారలు ఇకనుండి నిబంధనలకు అనుగుణంగా విధులను నిర్వహించాలన్నారు. అధికారులపైన ఏలాంటి రాజకీయ ఒత్తిడిలు ఉండవని ప్రజలకు సుపరిపాలన అందించటంలో తనవంతు పూర్తి సహకారం ఉంటుందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరుగ్యారెంటీల అమలు దిశగా ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందన్నారు. అర్హులైన వారందరికి ఆరుగ్యారెంటీలు అందేవిధంగా అధికారులు తమవంతు కృషిచేయాలన్నారు. మంథని అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకోవటం జరుగుతుందని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిదులు కేటాయించి త్వరిత గతిన అభివృద్ధి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు గ్రామాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివో రమేష్, తాహసిల్దార్ రాజయ్య, సింగిల్‌విండో చైర్మన్‌తో పాటు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి 206 ఫిర్యాదులు

మొదటి పేజి తురువాయి..

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమం ద్వారా 206 ఫిర్యాదులను స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 206 ఫిర్యాదులను స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్ వారి సమస్యలను గురించి తెలుసుకుంటు సంబంధిత శాఖల అధికారులకు ఫిర్యాదులను గురించి అడిగి తెలుసుకుంటు, వాటిపై సకాలంలో చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా కమీషనర్ మున్సిపల్ కార్పొరేషన్, కరీంనగర్ కార్యాలయానికి 34, కొత్తపల్లి తహసిల్దార్ కార్యాలయానికి 16, ఆర్డిఓ కరీంనగర్ కార్యాలయానికి 11, తహసిల్దార్ గంగాధర కార్యాలయానికి 9 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిపి 136 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ ఆర్డిఓ కే.మహేశ్వర్, బి.రాజు, కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలి

### ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ముక్కోటి ఏకాదశి ఉత్సవాల కోసం అవసరమైన ఏర్పాట్లను చేపట్టాలని దేవస్థానం అధికారులను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆదేశించారు. ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఈనెల 23న నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి ఏకాదశి ఉత్సవాలు నిర్వహించనుండగా, అందుకు అవసరమయ్యే ఏర్పాట్ల కోసం దేవస్థానంలో సోమవారం అధికారులతో కలిసి లక్ష్మణ్‌కుమార్ చర్చించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుంటారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన క్యూలైన్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే పోలీసులు అప్రమత్తంగా ఉంటూ బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు. అంతకుముందు లక్ష్మీనరసింహమూర్తి ఆలయాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, జగిత్యాల డిఎస్పీ వెంకటస్వామి, స్థానిక తహశీల్ కృష్ణచైతన్య, మున్సిపల్ కమిషనర్ రమేష్ స్థానిక సిఐ రమణమూర్తి, ఎస్సై రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి బాలికను చదివించాలి

### విద్యతోనే మహిళ సాధికారత సాధ్యం

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా మహిళా సాధికారత బృందం వారు జగిత్యాల ఇస్లాంపురలో ఉన్న మైనార్టీ మహిళలకు బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిస్టిక్ మిషన్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ ప్రతి బాలికను చదివించాలని విద్యతోనే మహిళ సాధికారత సాధ్యమని పేర్కొన్నారు. నేటి మహిళ అబల కాదు సబల అని నిరూపించాలని పురుషులకు దీటుగా మహిళలని అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. మహిళల పట్ల జరుగుతున్న హింసలకి వాటి నిరోధానికి మహిళలు శారీరకంగా, మానసికంగా ధృడంగా తయారవ్వడానికి కృషి చేయాలన్నారు. ముస్లిం మైనార్టీలలోని మహిళలకు ఉన్నత విద్య వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది. సఖీ 181, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, తదితర టోల్‌ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కల్పించారు. మహిళా శిశు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంట్లో తల్లిదండ్రులను బాగా చూసుకోకపోయినా 14567 నెంబర్‌కి ఫోన్ చేయాలని, వికలాంగులకి ఫించన్ సదరం సర్టిఫికేట్ కోసం ట్రై సైకిల్ కోసం ధరఖాస్తు చేయాలన్న, టోల్‌ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. అనంతరం బేటి బచావో బేటి పడావో పథకం గురించి, సుకన్య సమృద్ధి యోజన బాల్యవివాహాల వల్ల వచ్చే అనర్థాల గురించి, వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణంలోని అంగన్వాడీ సూపర్వైజర్ ఎల్. రాణి, రిజ్వన, ఖలేద, సుధారాణి, అంగన్వాడీ టీచర్లు, మహిళా సాధికారత కేంద్రం, హేమశ్రీ మైనార్టీ మహిళలు పాల్గొన్నారు.



## సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో మహా అన్నదానం

**ప్రభాతవార్త- సుబేదారి:**



హనుమకొండ సుబేదారి ఎక్సైజ్ కాలనీలోని సోమవార రోజున శ్రీ లక్ష్మీగణపతి దేవస్థానంలో సుబ్రహ్మణ్యస్వామి షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలతో పాటుగా అశేషంగా కదిలి వచ్చిన భక్తజన సంద్రం మధ్య స్వామివారి కళ్యాణం నిర్వహించారు. అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాద వితరణ స్వీకరించారు. ఆలయ కమిటీ ఈ మహాకార్యాని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్, అర్చకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసిన టీఎన్జీవోస్ యూనియన్ ప్రతినిధులు

**ప్రభాతవార్త- సుబేదారి:**



హనుమకొండ సుబేదారిలోని కేఆర్ నాగరాజు నివాసంలో హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ప్రతినిధు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు మాట్లాడుతూ హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్‌కి అన్ని వేళలా తన యొక్క సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టీఎన్జీవోస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్, జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, వేణు, శ్యాంసుందర్, రాములు నాయక్, లక్ష్మీప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ ఆర్చరి జట్టు ఎంపిక



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :** కేయూ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన క్రీడాకారులను సౌత్ వెస్ట్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీకి ఆర్చరీ స్త్రీ, పురుషుల జట్టును ఎంపికచేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య పి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ పోటీలు ఈనెల 19నుంచి 23తేదీలలో గురువు కాశీ యూనివర్శిటీ బటిండాలో జరుగుతాయని తెలిపారు.

## సిఐ అంబర్ కిషోర్‌ఝూను మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు

**ప్రభాతవార్త- సుబేదారి:**



హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని కమీషనర్ కార్యాలయంలో సోమవారం సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు సిపిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఫోరం సభ్యులు సీనియర్ సిటిజన్ల యొక్క సమస్యలను వివరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో హెల్ప్ డెస్క్‌ల ఏర్పాట్లపై ఫోరం సభ్యులు సిపి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ సీనియర్ సిటిజం ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చంద్రమౌళితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు



**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి మండల అక్కాయిపెల్లి వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఉన్నాయి. జగిత్యాల నుండి ద్విచక్ర వాహనంపై కాలువల రాజేష్ అనే వ్యక్తి ధర్మపురి వైపు వస్తుండగా, ధర్మపురి నుండి జగిత్యాల వైపు వెళ్తున్న ఓ టాటా ఎసి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో నరేష్ వాహనం నుండి కింద పడిపోగా తీవ్రగాయాలు అయ్యాయి. సంఘటన స్థలం వద్ద ఉన్నవారు గమనించి 108 కు సమాచారం ఇవ్వగా, 108 సిబ్బంది సంపత్, ప్రసాద్‌లు సంఘటన చేరుకొని క్షతగాత్రున్ని ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రమాదవశాత్తు రైలు కిందపడి వ్యక్తి మృతి

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



ప్రమాదవశాత్తు రైలు కిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ లో చోటుచేసుకుంది. సోమవారం ఉదయం వినయ్ కుమార్ (18) కూలీ పనిచేస్తాడని, నివాసం కేదార్‌పూర్ గ్రామం చత్తీస్‌ఘుడ్ జబల్పూర్ ట్రైన్ లో ప్రయాణం చేస్తుండగా ప్రమాదవశాత్తు అట్టి ట్రైన్ నుండి బిజిగిరిషరీఫ్ రైల్వే స్టేషన్ లో ప్లాట్‌ఫాం పై నుండి పడి మృతి చెందాడు. ఈ కేసును రామగుండం రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తాటిచెట్టు పై నుంచి పడి గీత కార్మికునికి గాయాలు

**చందుర్తి, ప్రభాతవార్త.**



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన జాగిరి రవి అనే గీత కార్మికుడు సోమవారం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి కింద పడి గాయాల పాలయ్యాడు. దీంతో రవి చేతు విరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. స్థానిక ఎల్లమ్మ గుడి ప్రాంతంలో తాటి చెట్టు ఎక్కుతుండగా ఈ ప్రమాదం జరిగింది. రవిని వేములవాడ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. గాయపడ్డ గీత కార్మిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఫార్మసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ముగింపు

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :** కేయూ ఫార్మసీ కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్‌ల శిబిరం ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ పాల్గొని వాలంటీర్‌ల సేవలను అభినందించారు. సేవ ప్రతీ ఒక్క విద్యార్థి తన విద్యార్థి దశలో పాల్గొనే విధంగా కృషిచేయాలని అన్నారు. విశ్వవిద్యాలయ ఆడిటోరియం ప్రాంగణంలో క్లీన్ అండ్‌గ్రీన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్. ప్రసాద్, డీన్ ఆచార్య వై. నరసింహారెడ్డి, హాస్టేర్ డైరెక్టర్ ఆచార్య వై. వెంకయ్య, ఆచార్య జి. సమ్మయ్య, ఆచార్య జె. కృష్ణవేణి, డాక్టర్ స్వరూపరాణి, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శశిధర్, డాక్టర్ సుజాత, డాక్టర్ సునిత, వాలంటీర్ పాల్గొన్నారు.

### సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ బ్యాట్మెంటన్ జట్టు ఎంపిక

**ఎడ్యుకేషన్ ప్రభాతవార్త :** కాకతీయ యూనివర్శిటీ పరిధిలోని వివిధ కాలేజీలకు చెందిన క్రీడాకారులను సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ బ్యాట్మెంటన్ పురుషుల జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య పి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ పోటీలు ఈనెల 19నుంచి 24వరకు వీఐటీ యూనివర్శిటీ వెల్లూరులో జరుగుతాయని వారు తెలిపారు.

# శ్రీరామ మల్టీప్లెక్సను ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల



సుల్తానాబాద్, ప్రభాతవార్త.
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని మార్కండేయకాలనీలో నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ రామ మల్టీప్లెక్స్ ను రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం మల్టీ ప్లెక్స్ ఆవరణను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణంలో మల్టీ ప్లెక్స్‌ను నిర్మాణం చేపట్టి ప్రజలకు ఆహ్లాద వినోదాన్ని అందిస్తున్న యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. మొదటి రోజు సినిమా చూసేందుకు ప్రేక్షకులు అధిక సంఖ్యలో మల్టీప్లెక్స్‌కు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మినుపాల ప్రకాష్ రావు, మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, ధన్నాయక్ దామోదర్ రావు, స్థానిక కౌన్సిలర్లు, మల్టీప్లెక్స్ యాజమానులు కదారి అశోక్ రావు, దుగ్యాల సంతోష్ రావు, ఆకుల రామ్మూర్తి, మిట్టపల్లి ప్రవీణ్, రవీందర్ రెడ్డి, కొల్లూరి అశోక్, కోడూరి సతీష్ తదితరులున్నారు.




## తెలంగాణ జీవ శాస్త్ర ఫోరం జిల్లా కమిటీ ఎన్నిక



పెద్దపల్లి, ప్రభాతవార్త:
తెలంగాణ జీవ శాస్త్ర ఫోరం జిల్లా కమిటీ ఎన్నికలు పెద్దపల్లి మండలం విద్యావనరుల కేంద్రంలో సోమవారం నిర్వహించారు. మండల విద్యాధికారి సురేందర్ కుమార్ అధ్యక్షతన తెలంగాణ జీవ శాస్త్రం ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొంతుల కుమార్ ఎన్నికల అధికారిగా కమిటీ ఎన్నిక జరిగింది. జీవ శాస్త్ర ఉపాధ్యాయుల సమక్షంలో ఈ ఎన్నిక చేపట్టారు. తెలంగాణ జీవ శాస్త్ర ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా గూళ్ల అంజన్ కుమార్ (జడ్పిహెచ్ఎస్ ఎన్టీపీసీ) ప్రధాన కార్యదర్శిగా మూల నరేష్, అసోసియేట్ అధ్యక్షులు సముద్రాలకృష్ణ మోహన్ మూర్తి, వైస్ ప్రెసిడెంట్‌గా డి.శంకరయ్య, ట్రెజరర్‌గా జి.దేవేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జొన్నల రవీందర్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా పరిమళాదేవి, మీడియా సెక్రటరీగా మహిపాల్ రెడ్డి, మహేశ్వర్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా భూమ్ రావు, స్వామి, మల్లేష్, గోపాల్, సుమన్, కిషన్, మహిళా కార్యదర్శులుగా సాధన, ధనలక్ష్మి, పద్మావతి, గీతా దేవి ఎన్నికయ్యారు.

## మార్నింగ్ వాక్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



కోరుట్ల, ప్రభాతవార్త
గుడ్ మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 20వ వార్డులోని అయ్యప్పగుట్టలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ వార్డులోని మంచినీటి, రోడ్లు, డ్రైనేజీల సమస్యలు అడిగి తెలుసుకొని సమస్య సాధన కృషి చేయాలని పలువురు అధికారులను ఆదేశించారు. వార్డులోని పలువురికి వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్స్ గంధం గంగాధర్, పేర్ల సత్యం, కమీషనర్ రాజేశ్వర్, ఏఈ లక్ష్మీ, సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



రాయికల్, ప్రభాతవార్త
రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లో ఉన్న ఆటో కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి అన్నారు. పట్టణంలో ఆటో కార్మికులతో సమావేశం నిర్వహించిన ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడాన్ని తాము స్వాగతిస్తున్నామని, ఇదే ఉచిత ప్రయాణం కారణంగా ఎంతో మంది ఆటో కార్మికులు ఉపాధి కోల్పోవడం జరుగుతుందని, వారి ఉపాధి కల్పించాలన్నారు. ఆటో కార్మికులు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి రవాణా సౌకర్యం కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు కల్లెడ ధర్మపురి, మండలాధ్యక్షుడు అన్నవేని వేణు, మచ్చ నారాయణ, సామల్ల సతీష్, ఎల్లాగౌడ్, శంకర్, సుమన్, గోపి, సాయిరాం, లక్ష్మీరాజం, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులు



కోరుట్ల, ప్రభాతవార్త
పట్టణంలోని జువ్వాడి భవన్‌లో పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ సంగ లింగం, మాజీ కౌన్సిలర్ రియాజ్, మాదాపూర్ ఎంపీటీసీ చేపూరి కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ గద్దం మల్లారెడ్డిలతో పాటూ 16వ వార్డుకు చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మల్లారెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి జువ్వాడి నర్సింగరావుతోనే సాధ్యమన్నారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అందరు కలిసికట్టుగా ఉండి పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేయాలన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్ష, ఉపాధ్యక్షులు తిరుమల గంగాధర్, నయీం, యూత్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, వాసీం, నాయకులు ఖయ్యూం, అంజిరెడ్డి, శశిధర్‌రెడ్డి, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ నూతన భవనం ప్రారంభం



మేడిపల్లి (కోరుట్ల), ప్రభాతవార్త
భీమారం మండలంలోని రాగోజీపేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మెన్ హరిచరణ్‌రావు, ఆర్డీఓ రాజేశ్వర్, పంచాయితీరాజ్ ఏఈ, సర్పంచ్ బాలసాని లహరిక మారుతి, పలుగ్రామాల సర్పంచ్‌లు జగన్‌రెడ్డి, సంపత్, వెంకటేశం, లచ్చానాయక్, నాయకులు చారి, శేఖర్, వినీత్, సుమలత, గంగారెడ్డి, నరేష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా శ్రీసుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం



కోరుట్ల, ప్రభాతవార్త
సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకొని స్థానిక శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో సుబ్రహ్మణ స్వామి కళ్యాణ మహోత్సవ కనుల పండువగా జరిగింది. ఉదయం సుబ్రహ్మణ స్వామి మూలవిరాట్టుకు భక్తులు సామూహికంగా పాలాభిషేకం చేయగా, ఆలయ కమిటీ, కంఠేశ్వర సేవా సమితి సంయుక్త నిర్వాహణలో శ్రీవల్లీ, దేవసేనా సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం చేపట్టారు. ఆలయంలో అర్చకులు పాలెపు రాముశర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. షష్టి రోజున కుజ దోషం, వివాహం కానీవారు పాలాభిషేకం చేయడం ద్వారా దోషాలు తొలిగి కోరికలు నెరవేరుతాయన్నారు. అనంతరం స్వాములు, భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ, అడ్‌హక్ కమిటీ సభ్యులు గండ్ర రాజేందర్, అజయేందర్‌రావు, గద్దం మధు, అంబటి శ్రీనివాస్, బట్టు హరికృష్ణ, కన్యాదాతలుగా కంఠేశ్వర సేవా సమితి గురుస్వామి సాయిరాం గోపాల్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌ల సంఖ్య పెంచాలని వినతి

రాయికల్, ప్రభాతవార్త



మైతాపూర్ గ్రామంలో 44,45,46బూత్ నెంబర్లు గల పోలింగ్ స్టేషన్‌లు న్నాయని, వీటితో పాటూ అదనంగా పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయాలని కోరుతూ తహశీల్దార్‌కు మైతాపూర్ నాయకుడు తలారి రాజేష్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మూడు బూత్‌ల్లో సుమారు 2746మంది ఓటర్లున్నారన్నారని, తక్కువ బూత్‌లు ఉండడంతో పోలింగ్ సమయంలో రద్దీ ఎక్కువగా ఉండడంతో ఓటర్లు గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడి ఇబ్బందులు పడ్డారన్నారు. వచ్చే లోక్‌సభ, స్థానిక సంస్థల ఎన్నికల్లో మరొక పోలింగ్ బూత్ ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## శ్రీఅయ్యప్ప జాతరకు రావాలని నర్సింగరావుకు ఆహ్వానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త
పట్టణంలోని శ్రీఅయ్యప్ప, జ్ఞానసరస్వతీ మాతాలయంలో డిసెంబర్ 27న జరుగబోయే మహా శ్రీఅయ్యప్ప జాతరకు రావాలని కోరుతూ ఆలయ కమిటీ పక్షాన కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావుకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షుడు చిద్రాల నారాయణ, స్వాములు రాంబోల్ సత్యపాల్, బట్టు హరికృష్ణ, దుబాయి శ్రీను, రాచమడుగు శ్రీనివాస్‌రావులు పాల్గొన్నారు.



# వాతావరణ మార్పులతో గల్ఫ్ వలసలపై ప్రభావం



## వలస కార్మికుల ఆరోగ్యంపై చర్చ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
వాతావరణ మార్పులు-వలసలు,మానవ చలనశీలతపై దినోత్సవం సందర్భంగా ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం సోమవారం జగిత్యాలలో చర్చా సమావేశం నిర్వహించింది. వాతావరణ మార్పుల వలన గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న పరిస్థితులపై ఎలాంటి ప్రభావం కలుగుతున్నది అనే విషయంపై చర్చ జరిగింది. భూకంపాలు, సునామీలు, తుఫాన్లు, అకాల వర్షాలు, వరదలు, కరువు లాంటి ప్రకృతి వైపరీత్యాల వలన భారత్‌లో ప్రజల జీవనోపాధికి ముప్పు ఏర్పడి అంతర్గత,అంతర్జాతీయ వలసలకు దారి తీస్తున్నదని ఎమిగ్రేట్స్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు మంద భీంరెడ్డి అన్నారు.అధిక వేడి వలన మధ్యప్రాచ్య గల్ఫ్ దేశాల్లో పనిచేసే వలస కార్మికుల ఆరోగ్యంపై,ఉపాధిపై ప్రభావం చూపుతున్నదని ఆయన అన్నారు.తీవ్రమైన వాతావరణ మార్పుల వలన ఇటు భారతదేశంలో అటు గల్ఫ్ దేశాలలో వలస వెళ్లే కార్మికుల జీవితాలపై ప్రభావం కలిగిస్తున్నదని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సయిండ్ల రాజిరెడ్డి అన్నారు.గ్లోబల్ ఫోరం ఆన్ మైగ్రేషన్ అండ్ డెవలప్‌మెంట్ జిఎఫ్ఎండి (వలసలు,అభివృద్ధిపై ప్రపంచ వేదిక) అనేది దేశాల నేతృత్వంలోని అనాధికారిక,కట్టుబడని అంతర్ ప్రభుత్వ ప్రక్రియ,2024లో జరుగబోయే జిఎఫ్ఎండి సదస్సులో మానవ చలనశీలతపై వాతావరణ మార్పుల ప్రభావం అనే అంశంపై చర్చ జరుగనున్నదని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల అన్నారు.తన గ్రామంలో వందలాది కోతులు పంటలు నాశనం చేస్తున్నాయని కొడిమ్యాల మండలానికి చెందిన గల్ఫ్ రిటనీ రైతు చల్ల లక్ష్మారెడ్డి వాపోయారు.గల్ఫ్ కార్మికులు వృత్తి సంబంధ అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని గల్ఫ్ కార్మిక నాయకుడు షేక్ చాంద్‌పాషా అన్నారు.వ్యవసాయం,అనుబంధ పరిశ్రమలలో గల్ఫ్ రిటనీలు ఉపాధి పొందే మార్గాలను వ్యవసాయ నిపుణుడు గొల్లపల్లి రత్నాకర్ వివరించారు.న్యాయవాదులు గుయ్య సాయికృష్ణ యాదవ్,దీకొండ కిరణ్,గల్ఫ్ వలసలపై పరిశోధన చేస్తున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాగరాజు,గల్ఫ్ దేశాల నుంచి వాపస్ వచ్చిన వలస కార్మికులు,సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన ప్రొద్దుటూరు దేవవ్వ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట నాయకులు తదితరులు పాల్గొన్నారు.గుట్రాజ్‌పల్లిలో జగిత్యాల రూరల్ మండలం గుట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన రైతు జుర్రు మల్లేశం వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లి విద్యుత్ షాకుకు గురై మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట మండల పార్టీ అధ్యక్షులు బాలముకుందం,గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణకై ఢిల్లీలో తొలి రోజు మౌనదీక్ష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
ఎస్సీ వర్గీకరణ సాధనకై తెలంగాణ మాదిగ జెఏసి ఆధ్వర్యంలో సోమవారం తొలిరోజు మౌనదీక్ష సాగింది.తెలంగాణ మాదిగ జెఏసి వ్యవస్థాపకులు పిడమర్తి రవి సారథ్యంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేశారు.మూతుకి నల్ల రిబ్బన్ కట్టుకొని మౌనదీక్ష సాగించారు.ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిమాదిగ జెఏసి జగిత్యాల జిల్లా అధ్యక్షులు మెడపట్ల దుబ్బయ్య నాయకులు చైతన్య,వంశీ,సంపత్,చందు,రాజు,రాకేష్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన మౌంట్ కర్మేల్ స్కూల్ సిబ్బంది



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి,రెండవ సారి జగిత్యాల ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మౌంట్ కర్మేల్ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతిష్,జోష్మి,అనంతరం క్రిస్మస్ సందర్భంగా కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో పిఈటి విజ్ఞాన్,జంగిలి శశి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలి

### నెలకు రూ.10 వేల జీవన భృతి అందజేయాలి.. జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోని నెలకు రూ.10 వేల జీవన భృతి అందజేయాలని,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల డీజిల్ ఆటో యూనియన్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్‌డివో కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం వల్ల ఆటో కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు అని నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టగా ధర్నా కార్యక్రమంలో పాల్గొని ఆటో యూనియన్ కార్మికులకు సంఘీభావం తెలిపి,ఆటో కార్మికులకు అండగా ఉంటామని తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో కార్మికులను,ఓనర్ కం డ్రైవర్‌లను ఆదుకోవాలి.ప్రతినెల 10 వేల చొప్పున జీవనభృతి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తూ మహిళలకు ప్రతినెల రూ.2500,పెళ్లి అయిన ఆడబిడ్డలకు తులం బంగారం విషయంలో మహిళలను పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు.మహిళలకు,గ్రామాల్లో అన్ని రూట్లలో బస్సులు పెంచడంతోనే పథకం పూర్తి స్థాయిలో అమలు చేసినట్లని అన్నారు.మహాలక్ష్మి పథకంతో పాటు అన్ని గ్యారంటీలు అమలు చేయాలన్నారు.ఆటో కార్మికులకు అండగా ఉండి,వారి జీవన ఉపాధిని కాపాడటమే ప్రభుత్వం బాధ్యత,సమస్య పరిష్కారం అయ్యే వరకు కార్మికులకు అంగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శెట్టి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఆరుముల్ల శ్రీనివాస్,ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత పర్యావరణంను నిర్మిద్దాం

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
పర్యావరణానికి జీవకోటి మనుగడకు ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ భూతాన్ని తుద ముట్టించాలని ప్లాస్టిక్ రహిత పర్యావరణంలోకి మారెందుకు విద్యార్థులు,వారి తల్లిదండ్రులు కృషి చేయాలని జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డి.చంద్రకళ కోరారు.పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ కేంద్ర పర్యావరణ,అటవీ శాఖల ఆధ్వర్యంలో సోమవారం ఓల్డ్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు,ఉపాధ్యాయులకు జనపనార సంచులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్జీసి ఇంచార్జీ ఆనంద్‌రావు,ఉపాధ్యాయులు దేవయ్య,



సూర్య, ప్రకాష్,రజిత,పద్మ,విద్య,శ్రీనివాస్,అనిత,స్వరూప పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ యాస్మిన్‌భాషను కలిసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ యాస్మిన్ భాషను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.



# ఎస్ఐని కలిసిన అక్కల్‌చెడ కాంగ్రెస్ నాయకులు

**చెన్నారావుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం నూతన ఎస్ఐ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవలే నూతన ఎస్ఐగా శ్రీనివాస్ చెన్నారావుపేటకు బదిలీ అయి బాధ్యతలు చేపట్టారు. కాగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో స్టేషన్‌కు చేరుకొని ఎస్ఐకి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక రాజేందర్, ఉపసర్పంచ్ వీరన్ననాయక్, నాయకులు తూటి రమేష్, భూక్య సురేష్, ఎస్‌కే ఖయూజ్, బోనగిరి సారయ్య, లావుడ్య వెంకన్న, వీరు, తదితరులు ఉన్నారు.



# లింగన్నపేటలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రదర్శన



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** భారత్ వికసిత్ సంకల్ప యాత్రలో భాగంగా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలానికి చెందిన వివిధ శాఖలకు చెందిన అధికారులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై వీడియో ద్వారా ప్రదర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అదేవిధంగా స్వచ్ఛభారత్, నేషనల్ ఇంపార్టెన్స్, శానిటేషన్ విభాగాలపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే వ్యాసరచన, ఉపన్యాసం, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. వివిధ విభాగాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎంపీఓ రాజశేఖర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ, ఉప సర్పంచ్ దుబాసి రాజు, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మనోహర్‌లతో పాటు వ్యవసాయ, ఆరోగ్యశాఖతో పాటు వివిధ శాఖల అధికారులు, బ్యాంక్ మేనేజర్లు విద్యార్థులతో పాటు పాల్గొన్నారు.

# మొక్కవోనీ దీక్షతో ముందడుగు వేస్తూ

**-కరుడుగట్టిన కాంగ్రెస్ వాది..అలుపెరుగని బాటసారి.. -కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మేడిశెట్టి మొగిలి**



**మొగుళ్లపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

అధికారంలో ఉన్నా..లేకున్నా అనునిత్యం పార్టీ కోసం పనిచేస్తున్న కరుడుగట్టిన కాంగ్రెస్ వాది, పార్టీలో పదవి ఉన్నా లేకున్నా సగటు కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న నాయకుడు అతనే మండలంలోని రంగపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మేడిశెట్టి మొగిలి. 2001లో కాంగ్రెస్ పార్టీలో చేరి గ్రామంలో పార్టీ పటిష్టతకు కృషి చేయగా, తన సేవలను గుర్తించిన అధిష్టానం గ్రామ పార్టీ అధ్యక్షులుగా రెండు సార్లు నియమించింది. దీంతో మరింత రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధిలో క్రీయాశీలక పాత్ర పోషించాడు. మండల స్థాయిలో గుర్తింపు తెచ్చుకుని తనదైన శైలీలో ముందుకు పోతూ పార్టీ ఏకార్యక్రమం చేపట్టినా ముందుండి విజయవంతం చేయడంలో ప్రముఖ పాత్రను పోషించాడు.

**-సొసైటీ డైరెక్టర్‌గా పోటీ..**

కాంగ్రెస్ పార్టీకి అప్పుడున్న పరిస్థితుల్లో రాజకీయ ప్రతికూలతలు ఉన్నా పార్టీని బ్రతికించాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ నుండి సొసైటీ డైరెక్టర్‌గా పోటీ చేసి అతి స్వల్ప ఓట్లతో ఓడిపోయిన, ఎక్కడ వెనుకడుగు వేయకుండా, పార్టీని కాపాడుకుంటూ, కార్యకర్తల్లో ఉత్సాహం పట్టుసడలకుండ, తనతో పనిచేసే తోటివారితో ఉమ్మడిగా ప్రణాళికలు సిద్ధం చేస్తూ, ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ మార్క్ కనపడేలా ప్రణాళికలు తయారు చేస్తూ పార్టీని కార్యకర్తలు వదిలిపోకుండా చర్యలు చేపడుతూ ముందుకు సాగాడు.

**-కరుడు గట్టిన కాంగ్రెస్ వాదిగా..**

కాంగ్రెస్ పార్టీని యోధానుయోధులు వదిలిపోతున్న వేళా పార్టీలోనే కొనసాగుతూ ఎన్ని అడ్డంకులు, అవరోధాలు ఎదురైనా, మొక్కఓనీ ధీక్షతో ముందడుగు వేస్తూ, పార్టీనే నమ్ముకొని నడక కొనసాగిస్తూ, నరనరాన కాంగ్రెస్ వాదాన్ని నింపుకొని, కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్తేజాన్ని నింపుతూ అలుపెరుగని బాటసారిలాగా నిత్యనూతన ఉత్తేజాన్ని నింపుకొని, కాంగ్రెస్ వాదాన్ని ప్రజల్లో బలంగా వినిపించే విధంగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధిలో క్రీయాశీల పాత్ర పోషించాడు.

**-గండ్ర సత్యనారాయణ రావు గెలుపు కోసం..**

పార్టీ కోసం నిబద్ధతతో పని చేస్తున్న మొగిలి సేవలను గుర్తించిన అధిష్టానం మండల పార్టీ ఉపాధ్యక్షునిగా నియమించడం జరిగింది. దీంతో మరింత రెట్టింపైన ఉత్సాహంతో మండల వ్యాప్తంగా తనకున్న పరిచయాలతో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలను ప్రోత్సహిస్తూ తన మార్కుతో పార్టీనీ అన్ని వర్గాలకూ దగ్గరికి చేయడంలో సఫలీకృతమయ్యాడు. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు గెలుపు కోసం అవిశ్రాంతంగా భగీరథ ప్రయత్నం చేశాడు. ఎమ్మెల్యేగా గండ్ర సత్యనారాయణ రావు గెలువడం, పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం జరిగింది. ఇలాంటి నాయకులను పార్టీ అధిష్టానం గుర్తించి వారి సేవలను మరింత వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి..

**తుడుందెబ్బ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుర్రాల రవీందర్ డిమాండ్**



**కాళేశ్వరం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, తక్షణమే అరెస్ట్ చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుర్రాల రవీందర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి వారు మాట్లాడారు. గతంలో కూడా ఇదే ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించి నటువంటి సంఘటనలు ఎన్నో ఉన్నప్పటికీ కూడా అధికారులు నిర్లక్ష్యం వహించడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే ఆశ్రమ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులని నియమించాలని, ఈసంఘటనపై సస్పెండ్ చేసి చేతులు దులుపుకునే ప్రయత్నంలో ట్రైబల్ వేల్ఫేర్ అధికారులు ఉన్నారని, మరోసారి ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుడిపై కేసు పెట్టకుంటే రాష్ట్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈసమావేశంలో ప్రజాసంఘాల జేఏసీ నాయకులు పీక కిరణ్ కుమార్, విద్యార్థి సంఘం నాయకురాలు ఆకుల లలిత, బాపు తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలుపుకున్న జగన్ నాయక్

**-మంత్రి చేతుల మీదుగా అజీమ్ ఖాన్‌కు స్కూటీ బహుమతి**



**మల్హార్‌రావు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

మండలంలోని అన్సాన్‌పల్లి గ్రామ సర్పంచ్ జగన్ నాయక్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు 30వేల మెజారిటీ వస్తే మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అజీమ్ ఖాన్‌కు సంతోషంగా బహుమతి ఇస్తానని ప్రకటించారు. అన్నమాట ప్రకారంగా సోమవారం మంథనిలో ఐటీ పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అజీమ్‌ఖాన్‌కు రూ.80వేల విలువ గల స్కూటీని బహుమతిగా అందజేశారు. ఈసందర్భంగా జగన్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి, దుద్దిళ్ల కుటుంబానికి శ్రీపాదరావు కాలం నుండి నేటి వరకు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న అజీమ్ ఖాన్‌కు బహుమతి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

# మెట్‌పల్లి వార్త

## మంత్రి పొన్నం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.** సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండల జడ్పిటిసి పుర్మాని మంజూల లింగారెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి దంపతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఇక్కడ తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

## ఘనంగా బీజేపీ మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు,యువ న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారీ జన్మదిన వేడుకలు రామకృష్ణ కాలనీలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ఉపాద్యాక్షులు పబ్బ తిరుపతి శాలువాతో సన్మానం చేసి,కేకు కోసి శుభాకాంక్షలు తెలుపారు

## మంత్రి శుభాకాంక్షలు తెలిపిన మానకొండూర్ ఎమ్మెల్యే...



**తిమ్మాపూర్ ప్రభాతవార్త:** సోమవారం సచివాలయంలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమశాఖ మాత్యులుగా బాద్యతలు చేపట్టిన పొన్నం ప్రభాకర్ గౌడ్ గారిని మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కలసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మల్హార్‌రావు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన తాడిచర్లలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వెలమలపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ ఛైర్మన్ చెప్యాల రామారావు, తాడిచర్ల సర్పంచ్ సుంకరి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. కొను గోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ మల్క రాజేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవరనేని రాజేశ్వరరావు, రైతులు, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

# శాంతియుత వాతావరణం నెలకోల్పుదాము

### అధికార యంత్రాంగం ప్రజలకు జవాబుదారీ తనంగా పనిచేయాలి
### లాయర్ దంపతుల హత్యపై విచారణ చేయిస్తాము
### రాష్ట్ర ఐటి,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు



రామగిరి-ప్రభాతవార్త

గత పది సంవత్సరాలుగా నియోజకవర్గంలో భయాందోళన వాతావరణం నెలకొందని,ప్రస్తుతం మంథనిలో శాంతియుత వాతావరణం నెలకొల్పుతామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం రాత్రి మండలంలో విజయోత్సవ ర్యాలీలో పాల్గొని మాట్లాడారు.గతంలో అధికార యంత్రాంగం హత్య రాజకీయాలను చూస్తు కండ్లు మూసుకొని ఉందని నేడు అధికార యంత్రాంగం ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాలని సూచించారు. వ్యక్తుల గురించి కాకుండా వ్యవస్థ గురించి పనిచేయాలని,గతంలో పోలీసు యంత్రాంగం ఇష్టారీతిన ప్రవర్తించిందని, పోలీసు యంత్రాంగం శ్రీధర్‌బాబు కోసం కాకుండా ప్రజల కొరకు పనిచేయాలన్నారు. మండలంలో నడిరోడ్డుపై అతి క్రూరంగా లాయర్ వామన్‌రావు దంపతుల హత్య జరుగుతుంటే కండ్లు మూసుకోని ఉన్న యంత్రాంగం తిరిగి అలాంటి సంఘటనలు జరుగకుండా నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పుతామని,లాయర్ దంపతుల హత్య కేసులో ప్రత్యక్షంగా,పరోక్షంగా పాత్రదారులైన వారిపై విచారణ జరిపిస్తామన్నారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అడ్డగోలుగా మాట్లాడే వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పారని,నామీద నా కుటుంబం మీద సంస్కారహీనంగా మాట్లాడిన వారికి ప్రజలే తీర్పు ఇచ్చారన్నారు. ఇప్పటికైనా గుణం మార్చుకునే ప్రయత్నాలు చేయాలన్నారు.కాంగ్రేస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లొంకకేసారం సర్పంచ్ ఎండి.మంజూర్,నాగేపల్లి ఎంపిటీసీ తీగల స్వప్న సమ్మయ్య,పన్నూర్ ఎంపిటీసీ చిందం మహేష్,మాజీ ఎంపీపీ కోరుకొప్పుల నీరజ తులసీరాం,నాయకులు కొలిపాక సారయ్య, కోట రవిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని ల్యాగలమర్రి, ఏడుమోటపల్లి గ్రామాలలో సోమవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయా శాఖల అధికారులు ప్రజలకు డిజిటల్ స్క్రిన్ ద్వార అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రోగులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ భారతదేశాన్ని 2047 సంవత్సరానికి అభివృద్ధి , స్వావలంబన చెందిన దేశంగా మార్చాలనే కేంద్ర ప్రభుత్వం స్వీకారం చుట్టిందన్నారు. వలసవాద జాడలను లేకుండా చేయటం, మన వారసత్వాన్ని పండుగలాగా జరుపుకోవాలని, భారత పౌరులుగా ప్రతి అధికారి, ప్రజా ప్రతినిధులు విధులను బాధ్యతతో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఉమ్మెంతుల వనజ భాస్కర్ రెడ్డి, ఇస్లావత్ రవినాయక్, తహసీల్దార్ ఫారూఖ్, ఎంపిడివో పుల్లయ్య, వైద్యాధికారి నరేష్, ఎంపివో మహేందర్, పంచాయతీ కార్యదర్శులు శంకర్, అంగన్‌వాడీ టీచర్లు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులను పరిరక్షిద్దాం

### మహిళ సాధికారిత కోఆర్డినేటర్ దయా అరుణ

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలం సెంటినరీకాలని లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జిల్లా మహిళ సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ సాధికారిత కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ బాలికల విద్య యొక్క ప్రాముఖ్యత గురించి సేఫ్‌టచ్ మరియు అన్ సేఫ్‌టచ్,హెల్ప్‌లైన్ నెంబర్స్ 1098,181,14567,చైల్డ్ రైట్స్ గురించి తెలియజేసారు. అదేవిధంగా సాధికారిత జెండర్ స్పెషలిస్ట్ జే.సుచరిత మాట్లాడుతూ పోక్స్ చట్టం గురించి బాల్య వివాహాలను అరికట్టాలని సూచించారు.సఖి సేవలు సైబర్ క్రైమ్ వల్ల జరుగుతున్న నేరాల గురించి సఖి కోఆర్డినేటర్ డి.స్వప్న వివరించారు.ఫైనాన్షియల్ లిటరసి ఎస్.సంధ్య మాట్లాడుతూ పిల్లలకు కావల్సిన వాంట్స్ అండ్ నీడ్స్,స్టూడెంట్స్ అకౌంట్స్ ఓపెనింగ్స్ మనీ సేవింగ్స్, సుకన్య సమృద్ధి గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మంజుల,టీచర్స్ బి.పద్మ, జి.కవిత, ఏ.శ్రీలత, ఏఎన్ఎం జే.స్వప్న,సఖి కేస్ వర్కర్ అశ్రీత,విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం



దుగ్గొండి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పరీక్షలు సోమవారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మనిచ్చే పిల్లలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వంద శాతం కాన్పులు అయ్యేలా చేయాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చుపెట్టుకోకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, హెచ్ఇవో సాంబయ్య, స్టాఫ్‌నర్సు సబిత, మంజుల, ఏఎన్ఎం రజిత, సునిత, జయలక్ష్మి, ఫార్మసిస్టు రమణ, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, చాణిక్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళేశ్వరం లింక్-2 పనులు నాణ్యతతో చేయాలి

పెగడపల్లి - ప్రభాతవార్త :

కాళేశ్వరం లింక్-2 పనులు జగిత్యాల జిల్లా వెల్గటూర్, పెగడపల్లి మండలాలలో జరుగుతున్న నిర్మాణ పనులు నాణ్యతతో చేయాలని దేవికొండ గ్రామ ఉప సర్పంచ్ కొత్తపెల్లి అమర్‌నాథ్ ప్రజావాణిలో జగిత్యాల కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. పనుల నాణ్యతతో జరిగేలా అధికారులను అదేశించాలని, ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## రుద్రంగిలో సర్వసభ సమావేశం

రుద్రంగి ప్రభాతవార్త :

మండల పరిషత్ సాధారణ సర్వసభ సమావేశంలో చర్చించిన సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేసి మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ గంగం స్వరూపారాణి అన్నారు. సోమవారం రుద్రంగి మండల కేంద్రంలో మండల పరిషత్ అధ్యక్షులు గంగం స్వరూపారాణి మండల పరిషత్ సాధారణ సర్వసభ సమావేశం నిర్వహించారు. సమావేశంలోని ఎజెండా అంశాలను శాఖల వారీగా అధికారులు సభకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గంగం స్వరూపారాణి మాట్లాడుతూ సర్వసభ సమావేశంలో చర్చించిన సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే రమేష్‌బాబు ఆధ్వర్యంలో మండలంలో చాలా అభివృద్ధి పనులు చేసుకోవడం జరిగిందని, నూతన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో మండలంలోని సమస్యలు పరిష్కరించుకునేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పీసరి చిన్నభూమయ్య, ఎంపీడీఓ శంకర్, మండల అధికారులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

మల్హర్‌రావు, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి కిషన్‌రావు పల్లె నుండి ద్విచక్ర వాహనంపై వస్తున్న కాగితపు లక్ష్మణ్, అతని తల్లి కాగితపు వినోద గ్రామ శివారులో వాహనం అదుపుతప్పి కిందపడడంతో లక్ష్మణ్, వినోదాలకు తీవ్రగాయాల పాలైనారు. వారిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా క్షతగాత్రులను పరిశీలించిన వైద్యాధికారి డాక్టర్ రాజు ఇరువురికి కాలు విరిగిందని నిర్ధారించారు. ప్రాథమిక చికిత్స అనంతరం 108వాహనంలో మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు.



# ఖోఖోలో రాష్ట్ర స్థాయికి మల్లంపల్లి విద్యార్థి ఎంపిక



దుగ్గొండి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండలంలోని మల్లంపల్లి హైస్కూల్ విద్యార్థిని ఎన్.శివాణి రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ అన్నారు. మండలంలోని మల్లంపల్లి పాఠశాలలో సోమవారం విద్యార్థిని ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా పీఈటీ స్వప్న మాట్లాడుతూ ఈ నెల 3న ధర్మారం హైస్కూల్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 14 సం వ త్స రా ల బాలబాలికల ఖోఖో పోటీలలో శివాని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 20, 21, 22 తేదిలలో హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటలతో మానసిక ఉల్లా సం శారీరక దారుఢ్యం పెంపొం దిస్తుందన్నారు. క్రీడలు భవిష్యత్‌లో మంచి మార్గాలను చూపిస్తాయన్నారు. క్రమశిక్షణతో ఆటలు ఆడితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుక్క రమేష్, పాఠశాల చైర్మన్ ముప్పారపు జగదీశ్వర్, ఉపాధ్యాయులు రావుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో.. శ్రీ సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి వేడుకలు

- అభిషేకాలు.. హోమాలు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ డివిజన్ పరిధిలో సోమవారం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి పర్వదినం కావడంతో జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, వంగపల్లి, శంకరపట్నం మండల కేంద్రాలలో ఉన్న శ్రీ అయ్యప్పస్వామి ఆలయాలలో కొలువై ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణేశ్వర స్వామి షష్ఠి (జన్మదిన) ప్రత్యేక వేడుకలు అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఉదయం 6గంటల నుండే ఆలయాలలో సుబ్రహ్మణ్యస్వామి పశుపత హోమాలు, నవవిద అభిషేకాలు, అష్టాభిషకాలు, భక్తిశ్రద్దలతో నిర్వహించారు. మాలలు ధరించిన అయ్యప్ప స్వాములతో పాటు వందల సంఖ్యలో దంపతులు సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి వేడుకల్లో పాల్గొన్నారు. అనేక గ్రామాలలో సైతం జంటనాగుల విగ్రహాలకు పాలు, పెరుగులతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. జమ్మికుంట అయ్యప్పస్వామి ఆలయంలో ఆలయ ప్రధానతంత్రి గుడవర్తి శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఆశేశంగా తరలివచ్చిన దంపతులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ పాలకవర్గం షష్ఠి పర్వదినం సందర్భంగా ఆలయాన్ని సర్వంగా సుందరంగా ఆలంకరించారు. భక్తులకు ఆలయ పూజరి హారతులు అందించి, తీర్థప్రసాదాలు వితరణ చేసారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేల్ తంత్రి ప్రేమ్‌కుమార్ శర్మ, ఆలయ నిర్వాహకులు మామిడాల మనోహర్‌గురుస్వామి, ఎనిమిండ్ల రాజేంద్రప్రసాద్, సామాల ప్రతాప్‌రెడ్డి, సహార శ్రీనివాస్, మురళి, ఎల్లారెడ్డి స్వామిలతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.



# మంత్రి పొన్నంకు శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** సచివాలయంలో రవాణా బిసి సంక్షేమశాఖ మంత్రిగా సోమవారం బాధ్యతలు స్వీకరించిన పొన్నం ప్రభాకర్ గౌడ ను కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అదే విధంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రణవ్ బాబుకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారి పై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు

- విద్యార్థి సంఘాల సమాఖ్య వేదిక

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట ప్రైవేట్ పాఠశాలల్లో సరైన సదుపాయాలు లేవని మండల విద్యాధికారికి ఎన్నిసార్లు సమస్యలపై విన్నవించిన ఎలాంటి స్పందన లేదని జిల్లా కలెక్టర్ కి విద్యార్థి సంఘాల సమైక్య వేదిక విద్యార్థి నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ జమ్మికుంటలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన మౌళిక సదుపాయాలు లేవని జమ్మికుంట మండల విద్యాధికారికి ఎన్నిసార్లు విన్నవించిన పాఠశాలల పనితీరుపై ఎలాంటి పర్యవేక్షణ చేయకుండా పాఠశాలల యాజమాన్యాలకు కొమ్ముకాస్తున్నారని మండల విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశామని అన్నారు. జమ్మికుంట పట్టణంలో గల విద్యోదయ హైస్కూల్ కు ఆకస్మికంగా వెళ్ళమని, విద్యార్థులతో కలిసి విద్యార్థుల సమస్యలు తెలుసుకోగా విద్యోదయ హైస్కూల్ లో బెస్ట్ అవలేబుల్ స్కూల్ స్కీమ్ కింద పాఠశాలలో ఉన్న విద్యార్థులకు నిబంధనలకు పాఠశాల యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యంతో నడుపుతున్నారని, పిల్లలందరికి నాసిరకం ఆహారం అందిస్తున్నారని, నీళ్ళ చారుతో, డ్రైనింగ్ టేబుల్స్ లేకుండా కనీసం మౌళిక సదుపాయాలు లేకుండా అత్యంత దారుణమైన దయానీయమైన పరిస్థితిలో పాఠశాలను నడుపుతున్నారని ఒకటే భవనంలో బాల, బాలికల వసతిని నిర్వహిస్తున్నారని, మరుగుదొడ్డి వ్యవస్థ పూర్తిగా అధ్వానంగా ఉందని, పాఠశాల చుట్టూరా చెత్తాచెదారంతో నిండి ఉండడం వల్ల విద్యార్థులందరం దోమలతో ఇబ్బందుల పాలువుతున్నామన్నారు. మిగతా వివరాలకు పాఠశాలలో ఉన్నటువంటి సిసి కెమెరాలను ఓపెన్ చేస్తే విద్యార్థుల కష్టాలను తెలుసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల సమాఖ్య వేదిక విద్యార్థి నాయకులు మంద భాస్కర్, ఆవుల తిరుపతి, గట్టు సాయిరాం, పర్లపల్లి నాగరాజు, కొమ్ము అశోక్, చెల్పూరి రాములు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో ఇటీవల మృతి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు గుర్రం వెంకటేశ్వర్లు ఆకాల మరణం పొందగా, వారి కుటుంబాన్ని సోమవారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) పరామరి ్శంచి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గతంలో తెలుగుదేశం పార్టీలో గుర్రం వెంకటేశ్వర్లుతో కలిసి ఇద్దరు పనిచేసామని, వారితో ఉన్న అనుభవాన్ని సీతక్క గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ సమాజంలో, రాజకీయాలలో ఉన్న నాయకులు, బాధ్యత గల పౌరులు ఎవరైన సమజానికి చేతనైన నాలుగు మంచి పనులను చేసి, ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని సీతక్క అన్నారు. వెంకటేశ్వర్లు కుమారులు గుర్రం హరిబాబు, గుర్రం కళ్యాణ్‌లను ప్రభుత్వపరంగా వారిని ఆదుకుంటామని సీతక్క భరోసా ఇచ్చారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సందమల్ల నరేష్, టేకుల శ్రావణ్, బాషవేని రాజేష్, నల్లగోని రాకేష్, చల్లూరి విష్ణువర్ధన్, చెంచల మణిదీప్‌లతో పాటు పలువురు ఉన్నారు.

# ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా ఆర్టీసీ బస్సులను నడిపించాలి

- మహాలక్ష్మి పథకం పైన మహిళలకు అవగాహన కల్పించాలి
- రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** ఉమ్మడి కరీంనగర్ జిలా ్లలో ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా ఆర్టీసీ బస్సులను నడిపించాలని ఆర్టీసీ బస్సుల్లో మహిళలు 60శాతం ఆక్సుపెన్సీ ఉండేవిధంగా చూడాలని రాష్ట ్ర ఐటీ, పరిశ్రమల మం త్రి శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కరీంనగర్ ఆర్ఎం సుచరిత ఆర్టీ్సీ అధికారులతో కలసి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్ ్టసీ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం గురించి దానిని అమలు చేసే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో గతంలో ప్రతిరోజు 2.40 లక్షల మంది ప్రయాణం చేస్తే నేడు 3.70లక్షల మంది ప్రయాణం చేస్తున్నారని బస్సుల్లో 60శాతం మంది మహిళా ఆక్సుపెన్సీ ఉందని ఆర్ఎం సుచరిత మంత్రికి వివరించారు. మంథని నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలోకి బస్సులు లేని గ్రామాలకు బస్సు సర్వీసులు నడిపించాలన్నారు. పాఠశాల విద్యారు ్థలకు అనుకూలంగా ఉండేవిధంగా ఆర్టీసీ అధికారులు బస్సులను నడిపించాలని మంత్రి సూచించారు. వరుస సెలవులు ఉన్న నేపథ్యంలో ప్రయాణికుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా బసు ్స సర్వీసులను పెంచాలన్నారు. అన్ని రూట్లలో ఆదనపు ట్రిప్పులు తిప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎంలు భూపతిరెడ్డి, సత్యనారాయణ, మంథని డిఎం రాజశేఖరం, రామస్వామి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు ను జిల్లా, డివిజన్, మండలస్థాయి అదికారులు మంత్రి శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.



# మంథని పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి

- మంత్రి శ్రీధర్‌బాబును కలసిన మున్సిపల్ కమీషనర్

**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపాలిటిని రాజకీయాలకు అతీతంగా ఏలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా పట్టణాన్ని అన్ని విధాలుగా సుందరంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు నూతనంగా నియమితులైన మంథని మున్సిపల్ కమీషనర్ గుట్టల మల్లికార్జునస్వామికి సూచించారు. సోమవారం మంత్రి శ్రీధర్‌బాబు నివాసంలో మున్సిపల్ కమీషనర్ మంత్రిని కలసి పుష్పగుచ్ఛం అందించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంథని మున్సిపాలిటిలో గత కొంతకాలం నుండి రాజకీయంగా కార్యక్రమాలు నిర్వహించారని ఇకనుండి మన్సిపల్ అధికారులు ఏలాంటి రాజకీయ ఒత్తిడిలకు తలొగ్గకుండా నిర్భయంగా విదులు నిర్వహించాలన్నారు. మంథని మున్సిపల్‌ను అవినీతి రహితంగా తీర్చిదిద్దే విధంగా కృషిచేయాలన్నారు. ఎవరి బెదిరింపులకు లొంగవద్దన్నారు. మంథని మున్సిపల్ అభివృద్ధికి తన సహకారం పూర్తిస్థాయిలో ఉంటుందన్నారు. ఆయన వెంట మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ తదితరులు ఉన్నారు.



# ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# అల్ఫోర్స్‌లో మహా రుద్ర సహిత సహస్ర చండి మహాయాగం

**- డాక్టర్ నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:** అత్యంత మహిమాన్వితంగా రెండవ రోజు అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో మహా రుద్ర సహిత సహస్ర చండి మహాయాగం నిర్వహించినట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం దేశారాజ్ పల్లిలోని అల్ఫోర్స్ ప్రాంగణంలో ప్రాంగణంలో దేవాలయ వాతావరణం మయమరిపించే విధంగా ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఏర్పాటు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఛండీమాతను పూజించడం వలన సకల శుభాలు కల్గడమే కాకుండా సమాజంలో నెలకొన్నటువంటి సమస్యలను అతి సులువుగా అధిగమించవచ్చన్నారు. చండీమాత పారాయణం చేయడం వలన జీవితంలో ఎదురువుతున్న ఇబ్బందులను తొలగించవచ్చని తెలిపారు. భారతదేశంలోని ప్రముఖ శక్తి పీఠాలలో చండీ పారాయణం అత్యంత విశిష్టంగా నిర్వహణ వలన ఎన్నో సమస్యల భారి నుండి తప్పించుకుంటున్నామని తెలియజేశారు. ఆది శక్తి స్వరూపిణి అయిన చండీమాతను ఆరాధించడం వలన ధైర్యంతో పాటు మనోబుద్ధి వికసిస్తుందని, తద్వారా పలు కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొని పైచేయి సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు విధిగా భగవంతుని నామస్మరణ చేయడంతో పాటు ఇండ్లలో, ఇతర ప్రదేశాలలో చేపడుతున్నటువంటి పలు పూజాది కార్యక్రమాలలో సంబంధిత నియమ నిష్టాలకు లోబడి కార్యక్రమాన్ని ఆచరించి పుణ్యమైన జీవితాన్ని అనుభవించాలని సూచించారు. తల్లిదండ్రులందరూ వారి పిల్లలకు చిన్న నాటి నుండే పలు ఆధ్యాత్మిక విషయాలను తెలిపి ఆధ్యాత్మిక చింతనను కల్పించాలన్నారు. వేడుకలలో భాగంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి మండపంలో ఉదయాన గురువందనం, శాన్తిపాఠం, గోపూజ, గణపతిపూజ, పారాయణములు, నవగ్రహవాస్తు, క్షేతిపాలక, యోగినీ, సర్వతోభద్ర మంట దేవతావాహనం, ప్రధాన కలశస్థాపనం, శోడోపాచార పూజ సవార్ణ మంత్ర జబం, నవగ్రహజపాలు, 9 మంది కన్యకల పూజ, 9 మంది సువాసినీల పూజ, అగ్నిమథనం, కుండసంస్కారం, అగ్నిప్రతిష్టా, గణపతి, రుద్ర, స్థాపిత దేవతాహోవనం, నవార్ణమస్త్ర హవనం, లలితాసహస్ర నామ పారాయణం ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. మహనీయులైన ఋషులు, సాధువులు అనుసరిస్తున్న మార్గాలను, బోధిస్తున్నటువంటి విషయాలను క్రమం తప్పకుండా పాటించి సమాజ అభివృద్ధికి, శాంతి స్థాపనకై చేయూతనివ్వాలని కోరారు. 5 రోజుల పాటు ఈ క్రతువు కోనసాగుతుందని, భక్తులందరూ ఈ కార్యక్రమాలను విక్షించడానికై అధిక సంఖ్యలో పాల్డొని చండీ మాతా కృపాకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు
# ఎంపికైన కోరా విద్యార్థులు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్లా జిల్లా అనుపురంలో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా అండర్ 14 బాలికల విభాగం కబడ్డీ పోటీల్లో కరీంనగర్ జిల్లాలోని కోరా ఉన్నత పాఠశాల విద్యార్థులు పూనమ్, సాహితిలు పాల్గొని తగిన ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీకి పూనమ్ అనే విద్యార్థి ఎంపికయింది. పోటీలో పాల్గొని ఎంపికయిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరికృష్ణ, సంతోష్ రెడ్డిలు పుష్పగుచ్ఛంతో అభినందించారు. పిల్లలకు తనవ శిక్షణ ఇచ్చిన పీఈటీ దుర్గరాజుని ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు.

# యేసు క్రీస్తు ఆశీస్సులతో ప్రజలకు సుపరిపాలన అందిస్తాం

**- ప్రజలకు ఇచ్చిన ప్రతిమాటను నిలబెట్టుకుంటాం**

**- క్రిస్‌మస్ వేడుకల్లో రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు**

**మంథని - ప్రభాతవార్త:** యేసుక్రీస్తు ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అదేవిధంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని రాష్ట్ర ఐటీ, పరి శ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్రిస్‌మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రిస్‌మస్ కేక్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు దీవెనలతో తెలంగాణలో ప్రజా పాలన వచ్చిందన్నారు. ప్రజలకు హామి ఇచ్చిన విధంగా ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం యేసు క్రీస్తు ఆశీస్సులతో ప్రజలకు విజయవంతంగా సుపరిపాలన అందిస్తుందన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే శక్తిని యేసు క్రీస్తు మాకు అందించాలన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, బ్లాక్‌కాంగ్రెస్‌అద ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, ఫాస్టర్లు సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.సోమవారం రోజున ఐడివోసి సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి విజ్ఞాపన పత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజల సమస్యలు తెలుసుకొని సాధ్యాసాధ్యాల మేరకు అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ ప్రజావాణికి వచ్చే అర్జీలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ ప్రజావాణిలో 17 అర్జీలు పలు సమస్యలపై రావడం జరిగిందని, భూ సమస్యలు,ప్రభుత్వ పనులు, వ్యక్తిగత సమస్యలపై అర్జీలు రావడం జరిగాయని తెలిపారు.అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 21న జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించనున్న సమావేశమునకు సంబంధించిన విషయాలపై ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఇప్పటి వరకు వివిధ పద్దుల క్రింద మంజూరు అయిన పనులు,కావాల్సిన నిధులు, పనుల పురోగతి వంటి వివరాలను అందజేయాలని జిల్లా అధికారులకు సూచించారు. ధరణి, ప్రభుత్వ భూములు,కౌలు రైతులు, పరిపాలన అంశాల వివరాలు కూడా సమర్పించాలని తెలిపారు.సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు వసతి సౌకర్యాలు, రబి, యాసంగి పంటలకు సాగునీరు, మహాలక్ష్మి పథకం అమలు వంటి వివరాలను సంక్షిప్తంగా సమర్పించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఆర్డీవోలు నరసింహమూర్తి, రాజేశ్వర్, మధు, ఎస్‌డిసి శ్రీనివాస్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## సీఎం రేవంత్‌కు లేక రాసిన ఎంపి బండి సంజయ్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో మీ పరిపాలన ప్రజాస్వామ్య బద్ధంగా సాగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మీకు అభినందనలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగాలని, దశాబ్ద కాలంగా గత తెలంగాణ ప్రభుత్వం కారణంగా ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బండి సంజయ్ అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలని కోరారు. మిడ్ మానేరు ముంపు బాధితుల సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని ఆ లేఖలో కోరారు.




## ప్రభుత్వ పాఠశాలల్లో
# సాధికారత కమిటీలను ఏర్పాటు చేయాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**





**కరీంనగర్ ప్రభాతవార్త:** బాలిక సాధికారత దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బాలిక సాధికారత కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ పాఠశాల విద్యార్థులు, సంక్షేమ శాఖ అధికారులతో మహిళా సాధికారతపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆడపిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దుటకు మంచి వినోదభరితమైన వాతావరణంలో విద్యతో పాటు ఉన్నత విలువలను నేర్పాలని అన్నారు. మంచి పౌరులుగా ఎదగడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం చేతులు కలపాలని సూచించారు. బాలికా సాధికారత కమిటీలను ఏర్పాటు చేసి బాల్యవివాహాలు, లైగింక దాడులు, లింగవివక్షత ఆరోగ్య సమస్యలు వంటి వాటిని ధైర్యంగా ఎదుర్కోనేలా అవగాహనలు కల్పించాలని పేర్కొన్నారు. ఆడపిల్లలు కేవలం ఇంజనీర్, డాక్టర్లుగా మాత్రమే కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలి అని తెలిపారు. కార్యక్రమంలో చివరగా స్నేహితా బ్యాడ్జీలను పిల్లలకు, మహిళా ఉద్యోగులకు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు, డిఆర్డిఓ శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ ధనలక్ష్మి, సఖీ సెంటర్ నిర్వాహకురాలు లక్ష్మీ, డిసిడిఓ కృపారాణి, సిబ్బంది, కేజీబీవీ విద్యార్థులు, స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత పఠన పోటీలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్తు కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో గీతా జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని భగవద్గీతలోని మూడవ అధ్యాయం శ్లోకాలపై పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలకు చెందిన దాదాపు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం టిటిడి కార్యక్రమ నిర్వహకులు రామిరెడ్డి కృష్ణమూర్తి ప్రత్యక్షణలో జరిగగా న్యాయ నిర్ణేతలుగా ఈ.రామ్మోహనరావు, మురళీ మనోహర్, అబ్దుల కలాం, సురేంద్ర స్వామి, సతీష్, వీరన్న తదితరులు వ్యవహరించారు. సీనియర్ విభాగం నుండి శ్రీ చైతన్య (గంగిపల్లి పాఠశాల) ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి రేష్మ( గంగిపల్లి పాఠశాల) తృతీయ బహుమతి ధరణీష్(సెయింట్ జార్జి పాఠశాల రేకుర్తి), జూనియర్ విభాగం నుండి ప్రథమ బహుమతి సాయిశేష్ట( సరస్వతి శిశుమందిర్), ద్వితీయ బహుమతి దేవిశ్రీ(సరస్వతి శిశు మందిర్), తృతీయ బహుమతి జి.లాస్య(బ్లూబెల్స్ పాఠశాల) బహుమతులు సాధించారు. సంపూర్ణ భగవద్గీత ప్రథమ బహుమతి రిషిక్(వాచస్పతి వివేకానంద పాఠశాల), ద్వితీయ బహుమతి వివేకానంద (అకాడమిక్ హై స్కూల్) పొందారు. విజేతలకు బ్లూబెల్స్ పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి, న్యాయ నిర్ణేతలు బహుమతులు అందజేసి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు.. ఎస్ఐ సీమా ఫర్వీన్



**కమలాపూర్, ప్రభాత వార్త:**
యువత మేల్కోని డ్రగ్స్ రహిత సమాజ ఏర్పాటుకు కృషి చేయాలని కమలాపూర్ మండలం ఎస్ఐ సీమా ఫర్వీన్ పేర్కొన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలోని ఎంజెపి బాయ్స్ పాఠశాల యందు విద్యార్థులకు సైబర్ నేరాలు, మారకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత గంజాయి, కొకైన్, హెరాయిన్ తదితర మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. అపరిచిత వ్యక్తులు డ్రగ్స్ అమ్మిన తీసుకున్న టోల్ ఫ్రీ నెం 14500కు కాల్ చేసి వివరాలు తెలుపాలని అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు , యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. టెక్నాలజీని వాడుకుని నేరగాళ్ళు డబ్బులు దోచుకుంటున్నారని అన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర యాప్ లు, లింకులు, ఈ మెయిల్స్ తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఫోన్లు ఓటిపి, ఓఎల్ఎక్స్, పేటిఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మేసేజ్ లకు స్పందించకూడదని అన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నంబర్ కు డయల్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కమలాపూర్ పిహెచ్‌సిలో న్యూట్రిషన్ కిట్ల పంపిణీ..

**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మండలంలోని గర్భిణులకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో గర్భిణీలకు న్యూట్రిషన్ లోపం ఉంటుందని, దాని వల్ల పుట్టబోయే బిడ్డకు, తల్లికి సమస్యలు ఏర్పడుతున్నాయని వారు అన్నారు. తల్లిబిడ్డ క్షేమంగా ఉండటం కోసం ఈ న్యూటిషన్ కిట్ ద్వారా పోషక పదార్థాలు అందిస్తున్నామని నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ విప్లవ్, ఏఎన్ఎం శశికళ, వివిధ గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## ధాన్యాన్ని నిల్వ చేయుటకు కెవికె ఆధ్వర్యంలో అవగాహన సదస్సు : ఎన్ఐసిహెచ్ఎం డైరెక్టర్



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతు సంఘాలకు రైస్ మిల్లర్లకు పప్పు ధాన్యాలను వ్యాపారం చేసే వ్యాపారస్థులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా తాము పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధర వచ్చేవరకు గోదాముల్లో ఏ విధంగా నిల్వ చేయాలో దాని ద్వారా రైతులకు వచ్చే లాభాన్ని ఏ విధంగా పొందవచ్చు అని అంశంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐసిహెచ్ఎం డైరెక్టర్ డాక్టర్ మరియాదాస్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లభించని క్రమంలో గిడ్డంగుల్లో నిలువ చేసుకుని దీని ద్వారా భవిష్యత్తుల్లో ధాన్యంకు ధర పెరిగినప్పుడు అమ్ముకోవడానికి అవకాశం ఉంటుందని, అంతేకాకుండా గిడ్డంగుల్లో నిల్వ చేసిన ధాన్యం ష్యూరిటీగా పెట్టి బ్యాంక్ లో ఋణం కూడా పొందే సౌకర్యం కూడా ఉందని తెలిపారు. గిడ్డంగుల్లో నిలువ చేసిన ధాన్యానికి అనుకొని సంఘటనల వల్ల ఒకవేళ ఏమైనా ప్రమాదాలు సంభవిస్తే నష్టపోయిన ధాన్యానికి భీమా కంపెనీ వారు డబ్బులు కూడా నష్టపరిహారంగా చెల్లిస్తారని తెలిపారు. రైతులతో పాటు మిల్లర్లు, వ్యాపారస్తులు కూడా ధాన్యాన్ని నిల్వ చేసుకోవడానికి కూడా గిడ్డంగులను ఉపయోగించవచ్చని కాలానుగుణంగా ధాన్యాన్ని వినియోగదారులకు అందించే వరకు గిడ్డంగుల్లో నిలువ చేసుకోవచ్చుని వివిధ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డి. శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంతి, వేణుగోపాల్, టెక్నికల్ అసిస్టెంట్ అనిల్, సుమారు 50 మంది రైతులు, మహిళా రైతులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## క్రిమిసంహారక మందులతో పర్యావరణ కాలుష్యం

**కమలాపూర్, ప్రభాత వార్త:**
పంట కోసం వాడుతున్న కెమికల్స్ వల్ల భూసారం తగ్గుతుందని, సమతుల్యత లేకుండా పోతుందని ఎఫ్ఎసిటి ఇంచార్జ్ మధు పేర్కొన్నారు. కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో క్రిమిసంహారక మందులతో ఏర్పడు పర్యావరణ కాలుష్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభూమిని కాపాడుకోవాలంటే పంట మార్పిడి చేయాలని, సేంద్రియ ఎరువులతో పంటలు పండించుకోవాలని రైతులకు ఆయన సూచించారు. పంట దిగుబడి అధికంగా రావడం కోసం క్రిమిసంహారక మందులు వాడకంతో భవిష్యత్తు తరాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించలేమని అన్నారు. ఈ విచారణ గమనించి రైతులు



సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గ్రామ సర్పంచ్ దేవేందర్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సాయిబాబా మందిరంలో వార్షికోత్సవ పూజలు

**గణపురం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
మండలకేంద్రంలోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయ వార్షి కోత్సవ పూజలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు గండ్ర సత్య నారాయణ రావు పద్మ దంపతులు తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ఉదయం ఐదు గంటలకు కాకడ హారతి, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామార్చన సహస్రనామ అర్చనలు. 12గంటలకు మధ్యాహ్న హారతి, ఆలయంలో అయ్యప్ప స్వాములకు భక్తులకు మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు వినయ్ తెలిపారు. ఆలయ వార్షికోత్స వ పూజ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# హుజూరాబాద్ వార్త


## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు వెంకన్న..



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
మంథని శాసన సభ్యులు ఐటి, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుని మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కసబోజుల వెంకన్న మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం సమర్పించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి ని కలిసిన వారిలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్నతో పాటు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ ఎండి సలీం పాషా, రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి సెల్ కో ఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముద్దమల్ల రవి పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు

### తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**
రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్‌లోని సెక్రెటరియేట్‌లో తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆయనకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చోటు, జిల్లా కాంగ్రెస్ పార్టీ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు గుగ్గిళ్ళ భరత్ గౌడ్ తదితరులున్నారు.

## టిప్పర్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎస్సై

**మల్హర్‌రావు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
మండలంలోని కొయ్యూర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన టిప్పర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అయిత సంపత్ రెడ్డి, కోశాధికారి అజ్మీర రవి నాయక్ మాట్లాడారు. స్థానిక టిప్పర్ యాజమానుల హక్కుల కోసం సంఘం పని చేస్తుందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ అయిత కోమల-రాజిరెడ్డి, సర్పంచ్‌లు సిద్ది లింగమూర్తి, శనిగరం రమేష్, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శీలం లక్ష్మయ్య, అవిర్నేనని రూపేష్ రావు, అవిర్నేని ప్రకాష్ రావు, గిరినేని రాజేశ్వర్ రావు, ఎండి తాజోద్దీన్, లారీ యాజమానులు పాల్గొన్నారు.

## సిఎంపిఎఫ్ భవిష్య నిధిని కాపాడుతున్న బిఎంఎస్‌ను గెలిపించండి

### యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య




**గోదావరిఖని, ప్రభాతవార్త.**

బొగ్గు గని కార్మికుల సిఎంపిఎఫ్ భవిష్య నిధిని భద్రంగా కాపాడుతున్న బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్‌ను ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో కాగడా గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని యూనియన్ అధ్యక్షులు, స్టాండర్డ్‌డైజేషన్ కమిటీ సభ్యులు యాదగిరి సత్తయ్య కోరారు. గోదావరిఖనిలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో కార్మికుల ఎన్నికల వాల్‌పోస్టర ను ఆయన సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన 11వ వేజ్‌బోర్డు ఒప్పందం 19శాతం, మినిమం గ్యారెంటీ బెనిఫిట్ 25శాతం అలవెన్సులో సాధించడంలో బిఎంఎస్ కీలక పాత్ర పోషించిందని అన్నారు. సింగరేణిలో నూతన బొగ్గు గనుల ద్వారా ఉపాధి అవకాశాలు రావాలన్న, సంస్థలో రాజకీయ జోక్యం పోవాలన్న, కార్మికుల సొంతింటి పథకం అమలు కావాలన్న ఈ సారి జరిగే ఎన్నికల్లో బిఎంఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల హరిణ్, సాయవేణి సతీష్, మాదాసు రవీందర్, పల్లె శ్రీనివాస్, సంగాని సాంబయ్య, ఎల్లావుల కోటయ్య, బోడకుంట రాజేశం, నీలం శ్రీనివాస్ తదితరులున్నారు.

## సింగరేణి కంపెనీ ఉన్నంత వరకు ఎఐటియుసి సజీవం

### – ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణి ఉన్నంత కాలం ఎఐటియుసి సజీవంగా ఉంటుందని, గని కార్మికుల అభిమానంతోనే 80 ఏళ్ల ప్రస్థానం దాటిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్‌లు అన్నారు. సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 1వ ఇంక్లయిన్‌లో సోమవారం ఉదయం 7గంటలకు, 9 గంటలకు జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణిలో ఎఐటియుసి ఎల్లప్పటికీ కార్మికులకు అండదండగా ఉంటుందని అన్నారు. సింగరేణిలో నిరంతరం కార్మిక వర్గ సంక్షేమం కోసం పాటుపడుతున్న ఎఐటియుసిని ఈ నెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ సమావేశాల్లో నాయకులు సంకే అశోక్, బోగ సతీష్ బాబు, గండి ప్రసాద్, కన్నం లక్ష్మీనారాయణ, పెర్క మహేందర్, మానాల శ్రీనివాస్, ఉప్పులేటి తిరుపతి, సిర్ర మల్లికార్జున్, రామగిరి అంకుల్, పెరుమాండ్ల రమేష్, మారం దేవేందర్ రెడ్డి, బొమ్మక జగదీష్, అప్పాని నగేష్, బుర్ర భాస్కర్, ఎవిఎస్.ప్రకాష్, గుండు శంకరయ్య తదితరులున్నారు.

## కార్మికుల హక్కుల రక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న సిఐటియుని గెలిపించండి



### ఎస్‌సిఇయు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణి కార్మికుల హక్కుల రక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్‌ను ఈ సారి జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి కోరారు. సింగరేణి ఆర్జీ 1 సిఎస్‌పి 1 బ్రాంచి ఉపాధ్యక్షులు సిహెచ్. వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన సోమవారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా జిడికె 1, 2, 11వ ఇంక్లయిన్‌తోపాటు సిఎస్‌పి 1 నుంచి 10 మంది కార్మికులు యూనియన్‌లో చేరగా వారికి ఆయన యూనియన్ కండువాలు కప్పి ఆహ్వానించారు. గత 1998 నుంచి గెలిచిన కార్మిక సంఘాలన్ని కార్మికులకు ద్రోహం చేసినవేనని అన్నారు. కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఎన్ని అడ్డంకులు, ఆటు పోట్లు ఎదురైనా కార్మికుల హక్కుల రక్షణ విషయంలో యాజమాన్యానికి లొంగిపోకుండా హక్కులన్ని సాధిస్తున ్న సంఘం సిఐటియుని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎన్.బిక్షపతి, మేదరి సారయ్య, మెండే శ్రీనివాస్, సిహెచ్.వేణుగోపాల్ రెడ్డి, ఆసరి మహేష్ తదితరులున్నారు.

## విద్యా రత్న నేషనల్ అవార్డుకు ఎంపికైన ఎనగందుల కొమురయ్య

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

విద్యా రత్న నేషనల్ అవార్డు 2024 సంవత్సరానికి గాను వెంకట్రావ్‌పల్లి ప్రభుత్వ పాఠశాల గెజిటెడ్ హెడ్‌మాస్టర్ ఎనగందులకొమురయ్య ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు ప్రకటించారు. అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్‌లోని బిఎస్ఎ జాతీయ కార్యాలయంలో సోమవారం అందజేశారు. ఫిబ్రవరి 11వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి నిర్వహించే బహుజన రైటర్స్ 7వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్‌లో ఈ నేషనల్ అవార్డును అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవార్డు లెటర్ అందజేసిన వారిలో బిఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎం.గౌతం, రాష్ట్ర కో ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు, అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ బాదె వెంకటేశం తదితరులున్నారు.



## వృద్ధుల ఆశ్రమంలో మంత్రి కెటిఆర్ వివాహ వార్షికోత్సవ వేడుకలు

### – వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు అందజేత

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండలంలోని మండపల్లి వృద్ధుల ఆశ్రమంలో మంత్రి కెటిఆర్ వివాహ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని వృద్ధులకు పండ్లు, బ్రెడ్లను బిఆర్ఎస్ నేతలు అందజేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ దంపతులు నిండు, నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని నేతలు ఆకాంక్షించారు. అధికారం ఉన్న లేకున్నా కెటిఆర్ వెంటే ఉంటామని, మళ్లీ అధికారం తమదేనని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పడగల మానస, మండల అధ్యక్షుడు రాజన్న, సింగల్ విండో చైర్మన్‌లు బండి దేవదాస్ గౌడ్, కోడూరి భాస్కర్ గౌడ్, జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాట్ల మధు, మండల అధ్యక్షులు వలకొండ వేణుగోపాల్ రావు, ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు తిరుపతి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, యువ నేతలు తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త



## సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రామగుండం కార్పొరేషన్ 29వ డివిజన్‌లో సోమవారం పట్టణ ప్రగతి నిధులు 14లక్షల రూపాయలతో సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఆయన సతీమణి మనాలీ రాజ్‌ఠాకూర్‌తో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కమీషనర్ నాగేశ్వర్ రావు, కార్పొరేటర్ మమాంకాళి స్వామి, కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, సీనియర్ నాయకుడు మారెల్లి రాజిరెడ్డి, డివిజన్ నాయకులు, డివిజన్ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ । లేడీస్ క్లబ్ సభ్యులకు ఆటల పోటీలు



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఇల్లందు క్లబ్‌లో ఆర్జీ 1 లేడీస్ క్లబ్ సభ్యులకు సోమవారం వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా జయశ్రీ సాంబయ్య హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలల్లో లేడీస్ క్లబ్ సభ్యులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలను చేపట్టారు. విజేతలకు ఈ నెల 23న స్థానిక జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో జరిగే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతుల ప్రదానం ఉంటుందని తెలిపారు. ఆవిర్భావ వేడుకలను మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంచేయాలని కోరారు. కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సెక్రటరీ చిలక లక్ష్మి శ్రీనివాస్, కో ఆర్డినేటింగ్ అధికారి బంగారు సారంగపాణి, లేడీస్ క్లబ్ సభ్యులు కవిత, రమ, తార, కల్యాణి, శ్రీవాణి, హేమ, సుధా, కో ఆర్డినేటర్లు మేడి తిరుపతి, నగునూరి రవి కుమార్ తదితరులున్నారు.

## ఆలయంలో సుబ్రహ్మణ్య షష్టి పూజలు

**కాళేశ్వరం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి అనుబంధ దేవాలయమైన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయం లో సోమవారం సుబ్రహ్మణ్య షష్టి పూజలు నిర్వహించారు. ప్రధాన పూ జారి త్రిపురారి కృష్ణమూర్తి ఆధ్వ ర్యంలో వేదపండితులతో ఉదయం శ్రీవల్లి, దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి అభిషేకం, వెండి కవచ అలంకరణ అలాగే ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిపారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణాధికారి ఎస్.మహేష్, ధర్మకర్తలు కామిడి రాంరెడ్డి, అడప సమ్మయ్య, శ్యాంసుందర్ దేవుడా, సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్, కాళేశ్వరం గ్రామస్థులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లిని కలిసిన కాంగ్రెస్ నేతలు



**మానకొండూర్, ప్రభాతవార్త :**

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను హైదరాబాద్‌లోని సెక్రటరీ కార్యాలయంలో సోమవారం మండల కాంగ్రెస్ నేతలు జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, జిల్లా నాయకులు రామిడి తిరుపతి, సాయిదేవన్న, కొత్తకొండ శంకర్, గసికంటి సంపత్, ఎంపీటీసీ చలిగంటి సంపత్, మీస సత్తయ్య, దావ శ్రీనివాస్‌రెడ్డి, మర్రి ఓదెలు, వరహాల చారి, ప్రేమ్, దిలీప్, నిఖిల్, బండారి శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీకాంత్, బండారి సిద్ధార్థ, జడల రవి, బండారి సంతోష్, మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర మంత్రి పొన్నంకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్, ప్రభాతవార్త :**

రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణశాఖ మంత్రిగా నూతన పదవి బాధ్యతలను చేపట్టిన పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సచివాలయంలో శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకంక్షలు తెలిపారు.

## రాష్ట్ర మంత్రి పొన్నంను కలిసిన కాంగ్రెస్ నేతలు



**మానకొండూర్, ప్రభాతవార్త :**

రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణశాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో నూతన బాధ్యతలు సోమవారం చేపట్టారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, మండల అధ్యక్షుడు రవీంద్రాచారి, గసికంటి సంపత్, మర్రి ఓదెలు, చలిగంటి సంపత్, జడల రవి, మండల కాంగ్రెస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**నెక్కొండ, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

ఇటీవల అనారోగ్యంతో మరణించిన నెక్కొండ మండల మడిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి మాజీ జడ్పిటిసి తేజావత్ బాలు నాయక్ సతీమణి తేజావత్ బాజీ మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య, నెక్కొండ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, చల్ల చెన్నకేశవరెడ్డి, దోనికెల సారంగపాణి, గుంటుక సోమయ్య, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్లర్ బాధ్యులు తదితరులు ఉన్నారు.

## మండల సమావేశంలో పలు అంశాలపై తీర్మానాలు



**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :**

జగిత్యాల అర్బన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ములాసపు లక్ష్మి అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాలకు ఆర్టీసి బస్సులు రావాలని అలాగే మండలంలో కొన్ని గ్రామాలను కలపాలని పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని తెలపడంతో త్వరలోనే వాటి నెరవేరుస్తామని ఎంపిపి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మహేష్, ఎంపిడివో శైలజరాణి, పాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, సర్పంచులు, గంగాధర్, లక్ష్మణ్‌రావు, ప్రభాకర్, ఎంపిటిసిలు మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వివిధ విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వల్లందాసు నిశాంత్‌కి నివాళ్లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నెక్కొండ, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

నెక్కొండ మండల కేంద్రానికి చెందిన వాళ్ళందాసి నిశాంత్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతదేహముపై పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ సెల్ జిలీక ప్రధాన కార్యదర్శి రాచకొండ రగు, కాంగ్రెస్ మండల నాయకులు ఈదునూరి సాయికృష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు సింగం ప్రశాంత్, మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పొలిశెట్టి భాను, ఈదునూరి దిలీప్, రామాపురపు రాము, జన్ను రవి తదితరులు నిశాంత్‌కి నివాళ్లర్పించారు.

## ఎమ్మెల్యేను కలిసిన మున్నూరుకాపు సంఘం బాధ్యులు

**చెన్నారావుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మున్నూరుకాపు సంఘం బాధ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు సంఘం అధ్యక్షులు మారెల్లి కుమారస్వామి ఆధ్వర్యంలో నర్సంపేటలకు వెళ్లి ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సంఘం అభివృద్ధి సభ్యుల సంక్షేమానికి తమవంతు సహకారం అందించాలని వారు ఎమ్మెల్యేను విన్నవించుకున్నారు. వీరి వెంట సంఘం బాధ్యులు దొడ్ల నర్సయ్య, మారెల్లి నర్సయ్య, బండి సదయ్య, తోట రాము, బండి చంద్రమౌళి, వల్ల సదానందం, తోట రవిబాబు తదితరులు ఉన్నారు.



# చొప్పదండి వార్త



## మెగా ప్లెస్‌మెంట్ డ్రైవ్‌కి విశేష స్పందన



**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల వేదికగా హెచ్ఆర్ కో కంపెని ఆద్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాలో 286 మంది నిరుద్యోగ యువత పాల్గొని 68 మంది విద్యార్థులు ఉద్యోగం సాధించినట్లు రీజినల్ మేనేజర్ తాళ్లపల్లి అశోక్ పేర్కొన్నారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతకి పట్టణ కంపెనీలను దగ్గరగా చేసి వారికి ఉద్యోగం కల్పించడమే తమ ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ డ్రైవ్ లో మెడిప్లస్, టాటా మోటార్స్, వర్మ స్టీల్ యాక్సిస్, బ్యాంక్, పేటిఎం, భారత్ పే క్విన్ సెంట్ పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గుండెటి వెంకటరమణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల హెచ్ఆర్‌లు కళాశాల అద్యాపక బృందం పాల్గొన్నారు.

## రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో ఘనంగా తానా, అమ్మ,నాన్న గురువు పద్యార్చన



**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రుక్మాపూర్ లో గల ఆదర్శ పాఠశాలలో తానా, అమ్మ, నాన్న గురువు పద్యార్చన ఘనంగా నిర్వహించారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా 100 దేశాల్లో ఉన్న 100కు పైగా తెలుగు సంఘాల సమన్వయంతో వందే విశ్వమాతరమ్ పేరుతో చిగురుమళ్ల శ్రీనివాస్ 100 దేశాలలో నిర్వహిస్తున్న శాంతి సద్భావనా యాత్రలో భాగంగా తానా, అమ్మ, నాన్న గురువు, శీతక పద్యార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. తానా అద్యక్షులు నిరంజన్ శృంగవరపు, తానా పూర్వ అద్యక్షులు జయ శేఖర్ తాళ్లూరి తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 10 లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిలో భాగంగా రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో 62 మంది విద్యార్థులు చిగురుమళ్ల శ్రీనివాస్ రాసిన అమ్మ నాన్న గురువు పద్యాలను సామూహిక గానం చేశారు. ప్రిన్సిపాల్ కోల రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు పెద్దల పట్ల గౌరవం పెంచడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోల రమేష్, వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్, తెలుగు అద్యాపకులు ఎన్. రేణుకారాణి, నందకుమారి, దనలక్ష్మి, అద్యాపక, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తేజంకు విరాళం

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న తరుణంలో వారికి అల్పాహారం అందించడం కోసం గ్రామానికి చెందిన మామిడి సురేష్‌రెడ్డి రూ.10వేల చెక్కును సోమవారం ఇంచార్జి హెచ్ఎం గడ్డం శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి వెంకట్, ఉపసర్పంచ్ మంగిలిపెల్లి లక్ష్మణ్, నాయకులు దొంతుల తుకారాం, దొమకొండ చిన్న రాజన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికుల పక్షాన కొట్లాడే యూనియన్ ఐఎన్‌టియుసి గెలిపించండి

- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కార్మికుల పక్షాన కొట్లాడే యూనియన్ ఐఎన్‌టియుసిని ఈ సారి జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించాలి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కోరారు. సింగరేణి ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన ఆర్జీ 2 ఓసిపి 3లో ఏర్పాటు చేసిన కార్మికుల కృతజ్ఞత సమావేశంలో ఆయనతోపాటు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గంలో తన గెలుపులో కార్మికుల కృషి అభినందనీయమని అన్నారు. పైరవీలకు తావు లేకుండా కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి కష్ట సుఖాలలో పాల్పంచుకోవడంలో ముందుంటానని అన్నారు. ప్రైవేటీకరణకు పూర్తిగా విరుద్ధమని, ఇన్‌కంట్యాక్స్ రద్దు చేయిస్తామని, ఎలాగైతే తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారో కార్మికుల పక్షాన కొట్లాడి యూనియన్ ఐఎన్‌టియుసిని భారీ మెజారిటీతో గెలిపించాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంపై నమ్మకంతో రిలే బి షిఫ్ట్ నుంచి దాదాపు 200 మంది ఆపరేటర్లు ఐఎన్‌టియుసిలో చేరారు. వారికి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో అక్రమ్, అక్బర్ అలీ, శంకర్ నాయక్, వికాస్ కుమార్ యాదవ్, సంపత్ రెడ్డి, పైడిపల్లి ప్రభాకర్, భీమిని సత్యనారాయణ, ఎట్టంకృష్ణ, మహంకాళి స్వామి, బొంతల రాజేష్, మారెల్లి రాజిరెడ్డి, కొంగ రవీందర్, గుండేటి రాజేష్, మార్కండేయ, దశరథం, ఆకుల రాజిరెడ్డి, అంబిడి రాజిరెడ్డి, సలిగంటి రాములు, మాతంగి రాయమల్లు, రాగిశెట్టి వెంకన్న, ఉమేష్ తదితరులున్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, తలనీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకొని క్యూలైన్‌ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## చందుర్తిలో వికసిత్ భారత్ సంకల్ప్ కార్యక్రమం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చందుర్తి ఎంపిడిఓ రవీందర్ హాజరయ్యారు. దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, చందుర్తిలో కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రవీందర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ ఆధ్వర్యంలో పోషకాహార స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. అలాగే వైద్య శిబిరాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రదీప్, చందుర్తి గ్రామ సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, ఉప సర్పంచ్ సిర్రం తిరుపతి, నాయకులు మార్త సత్తయ్య, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## చందుర్తిలో పిచ్చికుక్కల దాడి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో సోమవారం పిచ్చికుక్కలు దాడి చేయడంతో పలువురు గాయాల పాలయ్యారు. గ్రామానికి చెందిన బత్తుల దేవయ్య, దానియల్, లింగంపల్లి హనుమాండ్లు, స్వామి, రొండి రాజయ్య తదితరులపై కుక్కలు దాడి చేయడంతో గాయాలు కావడంతో 108 అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. గ్రామంలో గత కొద్ది రోజుల నుంచి పిచ్చికుక్కల బెడత పెరగడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ వారు పిచ్చి కుక్కల బెడద నుంచి రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మంత్రి పొన్నంను కలిసిన జడ్పిటిసి నాగం

చందుర్తి, ప్రభాతవార్త.



రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్‌లో చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ కలిసి శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. సచివాలయంలో బాధ్యతలు చేపట్టిన మంత్రి పొన్నంకు అభినందనలు తెలిపారు. జడ్పిటిసి కుమార్ వెంట నాయకులు ధర్మపురి శ్రీనివాస్, కనకరాజు ఉన్నారు.

## పురుగుల మందు సేవించి ఒకరు ఆత్మహత్య

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం సీతంపేట గ్రామానికి చెందిన లింగం పోచయ్య (58) అనే వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నారు. మృతుని కుమారుడు లింగం నరేష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 16న మద్యం మత్తులో పోచయ్య పురుగుల మందు సేవించాడని, దీంతో అతని మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేయించిన అనంతరం అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిచండం జరిగిందని తెలిపారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న పోచయ్య పరిస్థితి సోమవారం విషమించి, మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి బస్టాండ్‌లో సోమవారం సాయంత్రం పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను తిరిగి యాజమానికి పోలీసులు అప్పగించారు. చందుర్తి బస్టాండ్ వద్ద సెల్ ఫోన్ పడిపోగా ఆ ఫోన్‌ను స్థానికులు కానిస్టేబుల్ సతీష్ అప్పగించగా, ఫోన్ నెంబర్ల ఆధారంగా యాజమాని గుర్తించి ఫోన్‌ను యాజమానికి సిఐ కిరణ్ కుమార్ అందజేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంకు చెందిన మహిళా చందుర్తి రెవెన్యూ కార్యాలయానికి సర్టిఫికేట్ కోసం వచ్చి ఫోన్ పోగొట్టుకోవడం జరిగిందని ఆధారాలతో గుర్తించి మహిళకు అందజేశారు. ఫోన్ నిజాయితీగా అందజేసిన కానిస్టేబుల్ సతీష్‌ను సిఐ కిరణ్ కుమార్ అభినందించారు.

## రాజన్నను దర్శించుకున్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని సోమవారం కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ ఆలర్చకులు ఆశీర్వచనం అందించగా, అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఎంపిపి భర్తను పరామర్శించిన నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి ఎంపిపి బైరగోని లావణ్య రమేష్‌కు ప్రమాదవశాత్తు ఎముక విరిగి ఆపరేషన్ జరుగగా, వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా రమేష్‌ను మాజీ పార్లమెంట్ సభ్యులు వినోద్ కుమార్, జడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు చల్మెడ లక్ష్మినర్సింహా రావు తదితరులు సోమవారం పరామర్శించారు.



# అందమైన నగరంగా తీర్చిదిద్దడానికి పూర్తి సహకారం అందించాలి

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నగరాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేసి అందమైన నగరంగా తీర్చిదిద్దడానికి పూర్తి సహకారం అందించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కోరారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో అభివృద్ధి పనులపై మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్‌తో కలిసి సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నగరాన్ని వాణిజ్య కేంద్రంగా, పర్యాటక కేంద్రంగా, ఎడ్యూకేషన్, మెడికల్ హబ్‌గా రూపొందించడమే లక్ష్యంగా పని చేయనున్నట్లు తెలిపారు. రామగుండం నగరంలో అభివృద్ధి పనులు పూర్తి కాకపోవడానికి స్పష్టమైన కారణాలు వివరించాలని కోరారు. రామగుండం నగరంలో డిఎంఎఫ్‌టి 14, 15వ ఆర్థిక సంఘం, పట్టణ ప్రగతి, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తదితర పనుల పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వాణిజ్య కేంద్రం లక్ష్మీనగర్‌లో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయడంలో ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ మెరుగు పరచాలని అన్నారు. లక్ష్మీనగర్‌లోని షాపింగ్ కాంప్లెక్స్ వినియోగంలోకి తీసుకు రావాలని ఆదేశించారు. సమ్మక్క సారలమ్మ జాతర ఏర ఆపట్లపై సన్నాహక సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో కమీషనర్ సిహెచ్.నాగేశ్వర్, కార్పొరేటర్ మహంకాళి స్వామి, బొంతల రాజేష్, కొలిపాక సుజాత, ముస్తాఫా, శంకర్ నాయక్, పాతపల్లి ఎల్లయ్య, బాలరాజ్‌కుమార్, మున్సిపల్ ఎస్ఇ చిన్నారావు, ఇఇ సుచరణ్, డిఇ జమీల్, ఎగ్జామినర్ షేక్ ఖాజా, టిఎస్ఇడబ్ల్యూ ఐడిసి శాఖ ఇఇ అనితా సింగ్ నాద్, డిఇఇ విన్సెంట్ రావు, ఆర్‌అండ్‌బి డిఇ జాఫర్, ఇఇ జావీద్ తదితరులున్నారు. రామగుండం ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయానికి తొలిసారిగా వచ్చిన ఎమ్మెల్యేకు మేయర్, కమీషనర్, మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది పుష్ప గుచ్ఛా అందించి ఘన స్వాగతం పలికారు.

# మంత్రి శ్రీధర్‌బాబుకు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం



రామగిరి-ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మంథని ఎమ్మెల్యేగా ఐదవసారి గెలిచి కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి మంథని నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా రామగిరి మండలం లొంకకేసారం సర్పంచ్ ఎండి.మంజూర్ తనయుడు డాక్టర్ ఎండి.మోయిన్ పాషా ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి తన అభిమానాన్ని చాటుకున్నాడు.

# ఈ నెల 20న ఛలో సచివాలయం విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఈ నెల 20న ఛలో సచివాలయం కార్యక్రమాన్ని సింగరేణి డిస్మిస్ కార్మికులు వారి డిస్మిస్ లెటర్ తీసుకొని వచ్చి విజయవంతం చేయాలని డిస్మిస్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శనిగరపు నారాయణ, నాయకులు నిరంజన్, గౌరీకృష్ణ, సిరికొండ సంపత్, బండారి రాజేశం, ఆదే బూదె రావు ఒక సంయుక్త ప్రకటనలో పిలుపునిచ్చారు. సింగరేణిలో గైర్హాజరు పేరుతో సింగరేణి యాజమాన్యం 25/25 ఛట్టం పేరుతో వేలాదిమంది కార్మికులను వారి ఉద్యోగాల నుంచి తొలగించి, ఆకలి కేకలు, చావులకు కారణమైందని అన్నారు. డిస్మిస్ కార్మిక సంఘం ఏర్పడిన తరువాత చేపట్టిన ఆందోళనలతో ఒక ఒప్పందం జరిగిందని, 01.01.2000 నుంచి 01.01.2010 ఒప్పందం ప్రకారం 190 మస్టర్లు అనే షరతుతో కేవలం 66 మందికి మాత్రమే న్యాయం జరిగిందని, అందరికీ ఒక అవకాశం కావాలని పోరాడితే కొంత మందికి మాత్రమే న్యాయం జరిగిందని, తిరిగి పోరాటం చేసినప్పుడు అదే ఒప్పందం ప్రకారం కేవలం 425 మందికి మాత్రమే ఉద్యోగ అవకాశం ఇచ్చిందని అన్నారు. సింగరేణి డిస్మిస్ కార్మికులకు జరిగిన మరోక మోసకరమైన విషయం 425 మందిలో యాజమాన్యం పెట్టిన షరతుల ప్రకారం చేయని 200 మంది కార్మికులను లక్షలాది రూపాయలు రాబట్టిన యూనియన్ నాయకులు తిరిగి వారికే మరోమారు ఉద్యోగ అవకాశం కల్పించడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. డిస్మిస్ అయిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఛలో సచివాలయం చేపడుతున్నట్లు, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

# రామప్పలో మంత్రి డా. సీతక్క పూజలు

**పూర్ణకుంభ స్వాగతం పలికిన పూజారులు**

వెంకటాపూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :



ములుగు ఎమ్మెల్యేగా ఎన్నికై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా డా. దనసరి అనసూయ సీతక్క బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా రామప్ప దేవాలయానికి ఆదివారం ఉదయం వచ్చి రామలింగేశ్వరుడికి పూజలు నిర్వహించారు. దేవాలయానికి విచ్చేసిన సీతక్కకు రామప్ప ప్రధాన ద్వారం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బొకేలు అందజేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె దేవాలయానికి చేరుకోగా ఈఓ బిల్ల శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ బి. అనిల్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఆలయ పూజారులు సన్నాయి వాయిద్యాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. దేవాలయంలోని శ్రీ రామలింగేశ్వరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఆ తరువాత దేవాలయంలో సీతక్కకు శాలువాలతో దేవాలయం అధికారులు, పూజారులు శాలువాలతో సత్కరించారు. దేవాలయంలోని నంది మంటపంలోని నంది విగ్రహం వద్దకు వెళ్లి సీతక్క నమస్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీఓ అంకిత్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, డిపిఓ వెంకయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్, మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల మృతిపట్ల మంత్రి సీతక్క సంతాపం

ములుగు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :

ములుగు జిల్లాలోని మంగపేట మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు ముగ్గురు భక్తులు సుబ్బయ్య నాయుడు, నర్రా సాంబయ్య, రాజులు శబరిమలై దర్శనం కోసం వెళ్లి తిరుగు ప్రయాణంలో వస్తుండగా తమిళనాడు లోని తేని జిల్లాలో జరిగిన ప్రమాదంలో మృతి చెందారు. వారి శవాలను అక్కడి నుండి కమలాపురం గ్రామానికి తీసుకు వచ్చేందుకు గాను ఖర్చుల నిమిత్తం రూ. 50 వేలు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క వారి కుటుంబ సభ్యులకు పంపించారు. అయ్యప్ప స్వాముల మృత దేహాలను స్వగ్రామం చేర్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ మేరకు ఆమె ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అక్కడి కలెక్టర్‌తో మాట్లాడే విధంగా మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అయ్యప్ప స్వాముల మృతి బాధాకరమని అన్నారు. వారి కుటుంబానికి తాను అండగా ఉంటానని మంత్రి సీతక్క తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్**

ములుగు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్.డి.ఓ కె. సత్యపాల్ రెడ్డితో కలిసి జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ డి. వేణు గోపాల్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజా వాణి లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 20 దరఖాస్తులు రాగా, అందులో 9 రెవెన్యూ, 2 పెన్షన్, 9 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో డా. అప్పయ్య, వెటర్నరీ డా. విజయ భాస్కర్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎస్సీ కార్పోరేషన్ అధికారి తుల రవి, సివిల్ సప్లై అధికారి అరవింద్ రెడ్డి, డిఎం. రాములు తదితరులు పాల్గొన్నారు.

# కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘానికి ఎన్నికలు నిర్వహించాలి

పాలకుర్తి, ప్రభాతవార్త.

కేశోరాం సిమెంట్ కర్మాగారం కాంట్రాక్టు కార్మిక సంఘానికి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని పలువురు కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు వారు అసిస్టెంట్ లేబర్ కమీషనర్‌ను, ఇతర పోలీసు అధికారులను కలిసి ఎన్నికల నిర్వహణకు సహకరించాలని కోరారు. యూనియన్ కాలపరిమితి ముగిసి మూడు నెలలు అవుతున్న ఎన్నికల నిర్వహణలో జాప్యం జరుగుతుందని, కాబట్టి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం మొదటి షిఫ్ట్‌లో పలువురు కార్మికులు ఎన్నికల నిర్వహణపై సమాలోచనలు చేశారు. ఈ సందర్భంగా కార్మికులంతా ఎన్నికల నిర్వహణకు మొగ్గు చూపారు. శనివారం కంపెనీ హెచ్ఆర్ అండ్ ఐఆర్ వైస్ ప్రెసిడెంట్ సంగంరెడ్డి గోవింద రావును కూడా కలిసి ఎన్నికల నిర్వహణకు సహకరించాలని మెమోరండం ఇవ్వడం జరిగిందని కార్మిక నాయకులు నగునూరి రమేష్, వేల్పుల సంపత్, నారాయణ, శ్యాం, రాజ్‌కుమార్, ప్రశాంత్, మధు, వెంకటస్వామి తదితరులున్నారు.

# ఆయుర్వేద వైద్య శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సౌజన్యంతో ఈ నెల 20న యైటింక్లయిన్‌కాలనీ సిఇఆర్ క్లబ్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు సిఇఆర్ క్లబ్‌లో ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షివైద్యపరీక్షలు నిర్వహిస్తారని, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు, ఆయుర్వేద వైద్య శిబిరంను వినియోగించుకోవాలని అన్నారు.

# ములుగులో విద్యాభివృద్ధికి జన్య ఫౌండేషన్ సేవలు అభినందనీయం

ములుగు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :

ములుగు జిల్లాలోని గ్రామీణ గిరిజన ప్రాంతం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో విజ్ఞాన వెలుగులు విరజిమ్ముటకు 48 పాఠశాలలకు రూ. 35 లక్షల విలువ చేసే గణిత, సైన్స్ ప్రయోగశాల కిట్లను అందజేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న జన్య ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామాణాభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం ములుగు జిల్లా విద్యాశాఖాధికారి ప్రాంగణంలో జన్య ఫౌండేషన్ సౌజన్యం, జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని సమన్వయంతో నిర్వహిం చిన జన్య సైన్స్, గణిత ప్రయోగశాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి డా. సీతక్క మాట్లాడుతూ వెనుకబడిన గ్రామీణ గిరిజన ప్రాంతమైన ములుగు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల్లో గణిత, విజ్ఞాన శాస్త్ర నైపుణ్యాలను అభివృద్ధి చెందించుటకు ఈ ప్రయోగశాల కృత్యాలు ఎంతో ఉపయోగ పడతాయనిఆమె అన్నారు. జన్య ఫౌండేషన్ వారి సహకారంతో ములుగు జిల్లాలో విద్యార్థులకు కిట్స్ పంపిణీకి చొరవ చూపిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు కందాల రామయ్య, గణిత ఫోరం ప్రతినిధులు ఏళ్ల మధుసూదన్, జనగాం బాబురావు, శ్రీనివాస్ రెడ్డిల కృషి అభినందనీయమని మంత్రి అన్నారు.

# సర్వసభ్య సమావేశంలో సమస్యల వెల్లువ

**-లక్ష రుణమాఫీ జాప్యంపై నిరసన, బెల్ట్ షాప్‌లపై ఆదేశాలు రాలేదు**
**-ఉపాధిశాఖ అధికారుల గైర్హాజర్‌పై పెదవి విప్పని ఎంపిడీఓ**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం రోజున ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో విద్యుత్, వ్యవసాయం, ఎక్సైజ్, మిషన్ భగీరథ, విద్య, రెవెన్యు శాఖలపై వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు అధికారుల దృష్టికి పలు సమస్యలు తీసుకు వచ్చారు. లక్ష రుణ మాఫీపై స్పష్టత ఇవ్వా లని, బెల్ట్ షాపుల మూసివేతపై నెలకొన్న గందర గోళంపై క్లారిటీ ఇవ్వాలని, గ్రామాల్లో పూర్తి స్థాయిలో మిషన్ భగీరథ కనెక్షన్స్ ఇవ్వడం లేదని, లీకేజీ అయిన వాటిని సరి చేయడం లేదని, ప్రతీ సర్వ సభ్య సమావేశంలో విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకు వస్తున్న సమస్యలను పరిష్కరించడం లేదని, భూపట్టా లేని రైతులను విద్యుత్ శాఖ అధికారులు ఇబ్బంది పెడుతున్నారని, ధరణీ సమస్య వలన భూపట్ట లేని రైతులకు అవసరమయ్యే రెవెన్యు శాఖ సర్టిఫికేట్ ఇవ్వాలని, మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులను పూర్తి చెయ్యాలని, స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో కిటికీలు ఊడిపోయిన వైనాన్ని విద్యాశాఖకు గుర్తు చేశారు. బెల్ట్ షాపుల మూసివేతపై ప్రభుత్వం నుండి ఎక్సైజ్ శాఖకు ఎటువంటి ఉత్తర్వులు ఇంకా రాలేదని సంబంధిత శాఖ ఎస్సై తెలిపారు. లక్ష రుణమాఫీపై ప్రభుత్వానికి ఎన్నికల ముందే వ్యవయసాశాఖ ప్రతిపాదనలు పంపిందని శాఖ తెలిపింది. సర్పంచ్‌లు, ఎంపిటీసీలు అడిగిన సమస్యలను అధికారులు వెంట వెంటనే పరిష్కరించాలని, గ్రామాల్లో ప్రజల ఇబ్బందులును పరిగణంలోకి తీసుకోవాలని ఎంపిపి అధికారులను కోరారు. ఉపాధి శాఖ అధికారుల గైర్హాజర్‌పై ఎంపిడీఓ పెదవి విప్పక పోవడం, శాఖ రివ్యూ వివరించకపోవడంపై పలువురు సర్పంచ్‌లు నిరాశకు గురైయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ ఎం నర్సయ్య, తహశీల్దార్ ఇప్ప నరేందర్, పంచాయితీరాజ్ డీఈ, ఇరిగేషన్ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, మండల పరిషత్ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి సర్పంచ్‌లు పూర్తి స్థాయిలో హాజరు కాకపోవడంతో సభ వెల వెల పోయింది.

# మంథని వార్త



## మంథని పట్టణంలో రోడ్డు మధ్యలో ఉన్న పూల కుండీల తొలగింపు

**- ప్రజలకు తొలగిన ట్రాఫిక్ ఇబ్బందులు**

మంథని - ప్రభాతవార్త




మంథని పట్టణంలోని ప్రధాన వ్యాపార కూడలి అయిన గాంధీచౌక్‌లో రోడ్డుకు డివైడర్లుగా ఏర్పాటు చేసిన పూల కుండీలను సోమవారం మున్సిపల్ సిబ్బంది తొలగించారు. గత కొని న్న సంవత్సరాలుగా వ్యాపార కూడలీ మధ్య ఉన్న పూలకుండీలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఏర్పడింది. దీనివిషయంలో గతంలో వ్యాపారస్తులు రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన పూలకుండీలను తొలగించాలని మున్సిపల్ అధికారులకు పాలకమండలికి ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినను వారు పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మంథని మున్సిపల్ అధికారులు గాంధీచౌక్ వ్యాపార కూడలీ మధ్యలో ఉన్న పూలకుండీలను తొలగించారు. దీనితో రోడ్డు విశాలంగా కనిపిస్తుంది.కాగా రోడ్డు మధ్య నుండి పూల కుండీలను తొలగించటం పట్ల వ్యాపారస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# కాలువలు ఇలా ఉంటే చివరి ఆయకట్టుకు నీరు అందేది ఎలా..?

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలోని పవర్ హౌస్ సమీపంలో డి 83 కాలువ పరిస్థితి ఇలా ఉంటే చివరి వరకు నీరుపారేది ఎలా అని రైతుల ఆందోళన జూలపల్లి మండల కేంద్రానికి చెందిన డి.83 ప్రధాన కాలువ కు గండ్లు పడి,మరమ్మత్తులకు నోచుకోకుండా,చివరి ఆయకట్టుకు నీరును అందించడంలో నేటి పారుదల శాఖ అధికారులు తగు చర్యలను తీసుకోక పోవడం గమ నార్హంగా ఉందని మండల ప్రజలు రైతులు వాపోతు న్నారు. ఇది ఇలా ఉండగా, అబ్బా పూర్, జూల పల్లి, కుమ్మరికుంట గ్రామా లలో డి.83 ఉపకాలవలు పిచ్చి మొక్కలతో ముళ్ళ పొదలతో,కొన్నిచోట్ల కాలువలు గండ్లు పడుతూ రైతులకు చివరి ఆయికట్టు వరకు నీరును అందించకుండా ఉన్నవి,అయినా వాటి దుస్థితి కూడా పట్టించు కోకుండా సంబంధిత శాఖ



అధికారులు,చర్యలు తీసుకోకపోవడం గమనార్హం,నీరు వచ్చినప్పుడు గండ్లు పడడం,పిచ్చి మొక్కలు,ముండ్ల పొదలు తట్టుకొని,చివరి ఆయకట్టు వరకు నీరు అందక రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు. ఇలాంటి సంఘటనలు పున రావృత్తం కాకుండా సంబం ధిత శాఖ వారు తగు చర్యలు తీసుకోవాలని మండల రైతులు ప్రజలు తమ ఆవేదనను తెలియజేశారు. ఇకనైనా తగు చర్యలు తీసుకొని సకాలంలో నీటిని రైతులకు అందించాలని మండల రైతులు,ప్రజలు కోరుతున్నారు.

# సిఐటియు ఎజెండాను కాపీ కొడుతున్న మిగతా కార్మిక సంఘాలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సొంత ఎజెండాను కూడా ఏర్పరుచుకోలేని మిగతా కార్మిక సంఘాలు సిఐటియు ఎజెండాను కాపీ చేస్తున్నాయని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.ముత్యం రావు, నాయకులు కుంట ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ గేట మీటింగ్‌లు ఓసిపి 3 సిహెచ్‌పిలో 7గంటలకు, వకీలుపల్లి మైన్‌లో 9గంటలకు నాయకులు కుంట ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, గతంలో అన్ని కార్మిక సంఘాలకు కార్మికులు అవకాశం ఇచ్చారని, కానీ ఇప్పటి వరకు కార్మికులకు ఎటువంటి లబ్ధి చేకూరలేదని, అన్ని కార్మిక సంఘాలు గెలిచి కేవలం వారి ప్రయోజనాల కోసమే పని చేశాయని అన్నారు. నిస్వార్థంగా కార్మికుల కోసం పని చేస్తున్న సంఘం ఏదైనా ఉందంటే అది సిఐటియు అని, ఈ సారి జరిగే ఎన్నికల్లో ఉదయించే సూర్యుని గుర్తుపై ఓటు వేసి సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్‌ను గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, రాంసాగర్, సురేష్, వెంకట నరసయ్య, భూమయ్య, సారంగం లక్ష్మిరాజం, వినయ్, విజయ్, ప్రశాంత, నరసింహ తదితరులున్నారు.

## ఫ్రీ ప్రయాణంతో నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వమే ఆదుకోవాలి

మల్యాల, ప్రభాత వార్త:

ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్ ప్రయాణం వల్ల ఉపాధీ




కోల్పోయి తమ కుటుంబాలు వీధిన పడుతున్నాయని మల్యాల మండలం ఆటో డ్రైవర్స్, ఓనర్స్, టాటా మ్యాజిక్ వాహనదారుల సంఘం నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఆటో, టాటా మ్యాజిక్ వాహనాలతో ఓనర్లు, డ్రైవర్లు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించి జిల్లా కేంద్రమైన జగిత్యాలకు తరలివెళ్ళి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఉచితంగా ఆర్టీసీలో మహిళలకు ప్రయాణం వల్ల తాము అప్పులు తెచ్చి ఉపాధీ పొందుతున్న వాహనాల ఈఎంఐలు కట్టలేక కుటుంబాలను పోషించలేక వీధిన పడే పరిస్థితి నెలకొందని, ప్రభుత్వం వెంటనే మహిళలకు బస్ లో ఉచిత ప్రయాణం నిలిపివేయాలని లేకుంటే ఓనర్లకు, డ్రైవర్లకు నెలకు 15వేల పెన్షన్ అందించాలని వారు డిమాండ్ చేశారు. మల్యాల క్రాస్ రోడ్డు వద్ద పెద్దన ర్యాలీ కార్యక్రమం చేపట్టగా బిజెపికి చెందిన గుండేటి గంగారం ఆందోళనకు మద్ధతు పలికారు. ఆటోలు, టాటా మ్యాజిక్ లు సమ్మెలో పాల్గొనడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

# రాష్ట్ర గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం కార్యదర్శిగా ఇల్లందుల సంపత్

చిగురుమామిడి, ప్రభాతవార్త

తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం నూతన కార్యవర్గం ఆదివారం రోజున హైదరాబాద్‌లో జరగిన కార్యవర్గ సమావేశంలో చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న ఇల్లందుల సంపత్‌కుమార్‌ను తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. వీరి ఎన్నిక పట్ల జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి జీ జగన్‌మోహన్‌రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం జనార్ధన్, రవి కుమార్, గోవర్ధన్‌రెడ్డి, మహేందర్, కృష్ణమోహన్, శ్రీనివాస్, అనిత మమత తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ మాట్లాడుతూ సంఘం నాపై ఉంచిన బాధ్యతను నెరవేరుస్తానని, సంఘం అభివృద్ధికి, లెక్చరర్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం నావంతు పూర్తి సహకారం అందజేస్తానని, నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ దేవేందర్, ప్రధాన కార్యదర్శి కె సురేష్ గార్లకు సంపత్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



# పదిరోజుల్లో మరో రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తాం

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు**

**మంథని - ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం ఏర్పడిన తరువాత వందరోజుల్లో అమలు చేస్తామని చెప్పి కేవలం వారం రోజుల్లోనే రెండు గ్యారెంటీ పథకాలు అమలు చేశామని మరో పది రోజుల్లో మరో రెండు గ్యారెంటీ పథకాలను అమలు కాంగ్రె ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మంథనిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ చేతుల మీదుగా ఆరుగ్యారెంటీ హామీలను ప్రజలకు విడుదల చేయటం జరిగిందని దానికి అనుగుణంగానే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రెండు గ్యారెంటీ పథకాలు మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు రవాణా, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5లక్షల నుండి రూ.10లక్షలకు పెంచటం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాలో ఒక్క రూపాయి లేకుండా ఖర్చుచేసిందని తమకు ఖాళీ ఖజానా అప ్పగించిందన్నారు. అయినను ప్రణాళిక బద్దంగా ముందుకు వెలుతూ పదిరోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలుపుకుందని వందరోజుల లోపు మ్యానిఫెస్టోలో చెప్పిన పథకాలన్ని అమలు చేస్తామని దీనిపైన ప్రజలు ఆందోళన చెందాల్సి న అవసరం లేదన్నారు. ప్రజలను తప్పుద్రోవ పట్టించే విధంగా ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ చేసు ్తందని వారు ఎంత గింజుకున్న ఆరుగ్యారెంటీ పథకాలు ప్రజలకు అందిస్తామన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్‌లు గౌతమి, ఖీమ్యానాయక్**



**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరిగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్‌లు పి గౌతమి, ఎన్ ఖీమ్యానాయక్‌లు అదికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్పరెన్స్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన 20 ఫిర్యాదులను, వినతులను ప్రజల నుంచి స్వీకరించి సంబందిత శాఖల అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిద ప్రాంతాల నుంచి వ్యయప్రయాసాల కోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయలన్నారు. ఫిర్యాదులను శాఖల వారిగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాదాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండ వెంటనే పరిష్కరించి, తిరస్కరించిన పక్షంలో అందు గల కారణాలను ఆర్జీదారుడికి తెలియజేస్తూ లిఖితపూర్వకంగా వివరణ అందజే యలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ బి గంగయ్య, డిఆర్‌డిఓ నక్క శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 25 సంవత్సరాల పోరాటం రాజన్న గెలుపు

**- నాలుగు అనుభవాలు - నేల మీదనే సాము చేసిన వైనం**

**- ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టాలన్న ఆరాటం - క్షేత్ర స్థాయి కార్యకర్తల అభిప్రాయాలే ఆదేశం**

**- అధిష్టానం సూచనలే శిరోదార్యం**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా అడుగున పడింది. ఫలితంగా గడిచిన ముప్పై నాలుగు సంవత్స రాల కాలంగా ఏడు పర్యాయాలు ఓటమి తప్పలేదు. 2009 వరకు రామగుండం నియోజక వర్గం మేడారం (ఎస్సీ) రిజర్వుడుగా ఉండేది. అప్పుడు ఉన్న మేడారం నియోజక వర్గానికి గోదావరిఖని కేంద్రంగా ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలోని కొన్ని సామాజిక వర్గాలకు రాజకీయంగా చట్ట సభలకు ఎన్నికయ్యే అవకాశాల నేపథ్యంలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం వరకు మేడారం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీకి పెట్టని కోటగా ఉంది. టిడిపి తొలి ఎన్నికలో గెలుపొంది ఆ తరువాత జరిగిన మధ్యంతర ఎన్నికలలో కూడా తెలుగుదేశం పార్టీ విజయం సాధించినప్పటికీ ఆ తరువాత 1989లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఆ తరువాత జరిగిన ఏడు పర్యాయాలు దాదాపు 34 సంవత్స రాల పాటు కాంగ్రెస్ పార్టీ వరుసగా ఓటమి పాలయ్యారు. తిరిగి 2023 డిసెంబర్‌లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో ఘన విజయం సాధించింది. రామగుండం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి రాజ్‌ఠాకర్ మక్కాన్‌సింగ్ సుదీర్ఘ పోరాటం చేయాల్సి వచ్చింది. సుమారు రెండున్నర దశాబ్దాల కాలంగా ఆయన మొక్కవోని ధైర్యంతో పట్టుదలతో కృషి చేశారు. ఒకసారి ఓటమి తరువాత మరో పార్టీ వైపు చూడకుండా ఒకే ఒక్క కాంగ్రెస్‌పార్టీతో ఆయన ముందుకు నడిచారు. ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరినీ కూడగట్టుకొని ఐక్యంగా నడిచారు. ఈ మధ్య కాలంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో నిర్మాణం చేశారు. పార్టీకి సమర్ధవంతమైన కార్యకర్తలను సమీకరించి కార్యకర్తలను ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ పార్టీ శ్రేణులలో ఉత్సా హం నింపారు. పార్టీ అధిష్టానం నుంచి వచ్చే ప్రతి కార్యక్రమాన్ని రామగుండం నియోజక వర్గం ఆ తరువాత పెద్దపల్లి జిల్లా మొత్తంలో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. క్రమంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెరిగారు. కోల్ బెల్ట్ ఏరియాలో మొదటి నుంచి పార్టీకి కార్యకర్తల ఘణం అధికంగా ఉంటుంది. ఇక్కడ జరిగిన మున్సి పల్ ఎన్నికలతోపాటు బొగ్గు గనుల వద్ద జరిగిన సింగరేణి ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ ఐఎన్‌టియుసి విజయం సాధించిన ఉధంతాలు ఉన్నాయి. గత ఏడాది కాలంగా జరిగిన కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు హాత్ సే హాత్ జోడో కార్యక్రమం రామగుండం నియోజక వర్గంలో పార్టీకి మంచి ఆదరణ లభించింది. దానికి తోడు రామగుండం నియోజక వర్గంలో ప్రధానంగా ఉన్న మున్సి పల్ కార్పొరేషన్ పరిధిలోని యాభై డివిజన్లలో పార్టీని విస్తరించడానికి రాజ్‌ఠాకూర్ తనదైన శైలిలో వ్యూవహాత్మకంగా అడుగులు వేశారు. ఆయన రూపొందించిన వ్యూహం ఊహకందని ఫలితాలు వచ్చాయి. మున్సి పల్ ఏరియాలో సజీవంగా ఉన్న పార్టీకి మరింత ఊపు తెచ్చేందుకు మక్కాన్‌సింగ్ వేసిన అడుగులు ముందుకు నడిచాయి. ఆయన తిరిగి వెనక్కి చూసే అవసరం లేకుండా ఫలితం సాధించాయి. అలాగేరామగుండం నియోజక వర్గంలో గ్రామీణ ప్రాంతాలలో కూడా పార్టీ విస్తరించేందుకు చేసిన ప్రయత్నాలు కూడా విజయవంతంగా జరిగింది. ఫలితంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలలోకి సులభంగా వెళ్లిందని చెప్పవచ్చు. దాదాపు ఏడాది కాలంగా రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ నియోజక వర్గంను చుట్టు ముట్టారు. ప్రతినిత్యం ప్రజలలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ప్రజలకు అమలు పరిచే పథకాలు ప్రచారం చేయడంలో కూడా రాజ్‌ఠాకూర్ సఫలమయ్యారు. అప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు వీయడంతో రామగుండంలో కూడాగట్టుకోవడంలో మక్కాన్‌సింగ్ ముందుంజలో ఉన్నారనవచ్చు. క్రమంగా రామగుండంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలలోకి తీసుకుపోవడంలో మంచి వ్యూహ్యం, తనదైన శైలిలో వేసిన అడుగులు ముందుకు నడిచాయి. పార్టీ తరుపున ప్రజలకు ఇవ్వాల్సి న పథకాలు ప్రచారం చేయడంలో సఫలం అయ్యాడు. అలాగే ప్రజలకు చేరుకుంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కూడా ప్రభుత్వంలోకి వస్తుందన్న ప్రచారాలు ఊపందుకున్నాయి. ఫలితంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభలు, సమావేశాలు విస్తృత ప్రచారం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగాలు ప్రజలను విపరీతంగా ఆకర్షించాయి. అదే స్థాయిలో మక్కాన్‌సింగ్ రామగుండంలో జరిపిన ప్రచారం ప్రజలలో మరింత ఊపునిచ్చింది. పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందుబాటులోకి తెచ్చే ప్రభుత్వ పథకాలు, ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అమలు చేయడానికి ప్రచారాన్ని ప్రారంభించారు. మొత్తం మీద రామగుండంలో గడిచిన మూడు దశాబ్దాల తరువాత పార్టీ ఘన విజయం సాధించడం, పార్టీకి పునర్జీవం పోసినట్లయింది. కాంగ్రెస్‌పార్టీ పూర్వ వైభవాన్ని పొందింది. కార్యకర్తలు, సీనియర్ నాయకులలో పూర్తి స్థాయిలో జోష్ నింపింది. కాంగ్రెస్ పార్టీ వర్గాలలో ఆనందం నింపింది.



# డ్రగ్స్, గంజాయి నివారణకు పటిష్ట చర్యలు

**- మత్తు పదార్థాల బారిన పడకుండ ప్రత్యేక కార్యాచరణ**

**- విక్రయాల నివారణకు రెండు టాస్క్‌పోర్స్ బృందాలు**

**- మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారి కోసం డి ఆడిక్షన్ సెంటర్**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో గంజాయి, గుట్కాతో పాటు ఇతర మత్తు పదార్థాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో గంజాయికి సంబంధించి మొత్తం 58 కేసులు నమోదు కాగా 127 మందిని అరెస్ట్ చేసి 70 కిలోల గంజాయిని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో 105 మందికి జైలుశిక్షలు పడేలా కృషి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాలకు అలవాడు పడిన వారిని సన్మార్గంలో నడిపించేందుకు డి ఆడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి సైకాలజిస్ట్, సైకియాట్రిస్ట్‌ల డాక్టర్‌లతో కౌన్సి లింగ్ నిర్వహిస్తామని తెలిపారు. డి ఆడిక్షన్ సెంటర్‌లో కౌన్సి లింగ్ కోసం పేరు నమోదు ఇతర సమాచారం కోసం స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ రవికుమార్ పోన్ నంబర్ 87126 56410, స్పెషల్ బ్రాంచ్ సిఐ అనిల్ కుమార్ 87126 56411లను సంప్రదించాలని త్వరలో ఈ కేంద్రం ప్రారంబమవుతుందన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లాని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి గంజాయి, మాదకద్రవ్యాలతో కలుగు అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలో పాఠశాలలు, కళాశాలల్లో అంటీ డ్రగ్స్ క్లబ్ ఏర్పాటు చేసి విద్యార్థులు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తూ చైతన్యపరుస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో యువత గంజాయి మత్తు పదార్థాల బారిన పడకుండ వారి భవిష్యత్తు దృష్ట్యా విక్రయాలపై ఉక్కుపాదం మోపనున్నట్లు తెలిపారు. జిల్లాలో టాస్క్‌పోర్స్ ఆద్వర్యంలో రెండు బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ బృందాలు జిల్లాల, సరిహద్దుల నుంచి వచ్చే గంజాయి, గుట్కా సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించడం జరుగుతుందన్నారు. అక్రమ గంజాయి, మాదకద్రవ్యాల రవాణాకు పదేపదే పాల్పడితే వారిపూ హిస్టరీ, పిడి యాక్ట్ నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై దృష్టి సారించి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. గంజాయి నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. గంజాయి రవాణకు పాల్పడినట్టుగా సమాచారం ఉంటే డయల్ 100, సమీప పోలీస్ స్టేషన్‌లో లేని పక్షంలో ఎస్పీ పోన్ నంబర్ 6303922572కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ వివరించారు.



